News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :207 | ఖమ్మం | ఆదివారం సెప్టెంబర్ 7, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# వెళ్లి రావయ్యా.. బొజ్జ గణపయ్య

## గంగమ్మ ఒడికి మహాగణపతి..

### ఘనంగా ముగిసిన మహా నిమజ్జనం

బాలాపూర్ గణేష్ నిమజ్జనం పూర్తి..

భక్తుల కోళాహలం నడుమ శోభాయాత్ర సాగిందిలా

- ఘనంగా ముగిసిన ఖైరతాబాద్ గణపతి నిమజ్జన కార్యక్రమం
- హుస్సేన్ సాగర్‌లో లంబోదరుడికి భక్తుల ఘన వీడ్కోలు
- భారీ క్రేన్ సహాయంతో విగ్రహ నిమజ్జనం
- భక్తజన సంద్రంగా మారిన ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాలు
- గణపతి బప్పా మోరియా నినాదాలతో మార్మోగిన వీధులు







# కవిత ఓ కొరివి దెయ్యం

## మంత్రి జూపల్లి కృష్ణారావు సంచలన వ్యాఖ్యలు

- కేసీఆర్ చుట్టూ దెయ్యాలున్నారని గతంలో కవితే చెప్పారన్న జూపల్లి
- ఆ దెయ్యాల్లో కవిత కూడా ఒకరని ఎద్దేవా
- బీఆర్ఎస్ పాలనలో ప్రజాస్వామ్యాన్ని పాతరేశారని విమర్శ



వివరాలు 2లో..

# టర్మినేట్ అయిన 43 మందికి..
# సింగరేణిలో తిరిగి నియామకం

- ఉత్తర్వులు జారీ చేసిన సీఎండీ
- క్రమశిక్షణతో పని చేయాలని సూచన

సింగరేణి సంస్థలో జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీలుగా చేరి వివిధ కారణా లతో టర్మినేట్ అయిన 43 మంది ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకుం టూ యాజమాన్యం ఇవాళ ఉత్తర్వులు జారీ చేసింది. సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు వారికి మరో అవకాశం కల్పించారు.




వివరాలు 2లో..

### తాను ఎప్పుడూ మోదీ కి స్నేహితుడినే

# ట్రంప్ యూటర్న్..!!

## ఊసరవెల్లి లా రోజుకో మాట మారుస్తున్న ట్రంప్



భారత్ పై ఇష్టానుసారంగా టారిఫ్ విధిస్తూ బయపెట్టాలి అని చూస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. రష్యాను బద్ధశత్రువుగా పరిగణిస్తూ ఆ దేశంతో వ్యాపార, వాణిజ్య సంబంధాలు పెట్టుకున్న, ప్రత్యేకించి- క్రూడాయిల్ కొనుగోలు చేస్తోన్న దేశాలన్నింటి పైనా విరుచుకుపడుతున్నారు. ట్రంప్ టారిఫ్ అనంతరం అంతర్జాతీయ కీలక పరిణామాలు చోటు చేసుకుంటూ వస్తున్నాయి.
చర్యకు, ప్రతి చర్యగా భారత్ ,

వివరాలు 2లో..





# చర్లపల్లిలో డ్రగ్స్ డెన్..

### 12 వేల కోట్ల డ్రగ్స్ స్వాధీనం చేసుకున్న పోలీసులు..

- ఊపర్ షెర్వానీ.. అందర్ పరేషానీ అన్నట్టుగా కథ
- పేరుకు 'వాగ్దేవి ల్యాబ్స్' చేసేది మాదక ద్రవ్యాల ఉత్పత్తి
- హైదరాబాద్ నుంచి దేశవ్యాప్తంగా సరఫరా అతి భారీ డ్రగ్స్ నెట్ వర్క్‌ను ఛేదించిన ముంబై పోలీసులు
- విదేశీయుడు సహా 12 మంది అరెస్ట్ నిందితుల్లో కెమిస్ట్రీ ఎక్స్పర్ట్ కూడా..

పేరుకు లాబొరేటరీ.. లోపల తయారు చేస్తున్నది మాత్రం డ్రగ్స్. ఈ కర్మాగా రం ఎక్కడో కాదు.. మన చర్లపల్లిలోనే ఉంది. చర్లపల్లి ఇండస్ట్రియల్ కారిడార్ లోకెమికల్ ఫ్యాక్టరీ కేంద్రంగా, ఎండీ (మెఫెడ్రోన్) అనే మాదకద్రవ్యాలను ఉత్పత్తి చేస్తున్నట్లు గుర్తించారు. ఈ ముఠా నుంచి సుమారు
రూ.12 వేల కోట్ల విలువైన నిషేధిత డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నా రు. మహారాష్ట్రకు చెందిన మీరాభయందర్, వసాయివిరార్ (ఎంబీవీవీ) పోలీసులు కొన్నా ళ్లుగా ఓ డ్రగ్స్ ముఠాపై నిఘా పెట్టారు. ఈ క్రమంలో తమ గూఢాచారులను రంగంలోకి దించి వారాల పాటు రహస్య ఆపరేషన్ నిర్వహించారు. ముఠా మూలాలు హైదరాబాద్ లోని చర్లపల్లిలో ఉన్నట్లు పక్కా సమాచారం సేకరించారు. ఈనేపథ్యంలో స్థానిక ఫ్యాక్టరీపై మెరుపుదాడి చేశారు. 'వాగ్దేవి ల్యాబ్స్' అనే నకిలీ లైసెన్స్ తోనడుస్తున్న ఈ ఫ్యాక్టరీలో అత్యా ధునిక పరికరాలతో భారీ ఎత్తున డ్రగ్స్ తయారు చేస్తున్నట్లు గుర్తించారు.

### పార్టీ అధినేత కేసీఆర్‌తో

# హరీశ్ రావు భేటీ



వివరాలు 2లో..

- ఎర్రవెల్లిలోని ఫామ్ హౌస్‌లో సమావేశమైన ఎమ్మెల్యే
- హాజరైన కేటీఆర్, పలువురు పార్టీ ప్రముఖులు
- కవిత రాజీనామా సహా వివిధ అంశాలపై చర్చ

బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావుతో మాజీ మంత్రి హరీశ్ రావు సమావేశమయ్యారు. ఎర్రవెల్లిలోని ఫామ్‌హౌస్‌కు వెళ్లిన హరీశ్ రావు పార్టీ అధినేతను కలిశారు. అప్పటికే కేటీఆర్ సహా పలువురు పార్టీ ప్రముఖులు అక్కడ ఉన్నారు.ఇటీవల అసెంబ్లీలో చోటు చేసుకున్న పరిణామాలు, కాళేశ్వరం ప్రాజెక్టుపై దర్యాప్తును సీబీఐకి అప్పగించడం, ఎమ్మెల్సీ పదవికి, బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి కవిత రాజీనామా చేయడం వంటి అంశాలపై వీరు చర్చించినట్లు తెలుస్తోంది.

### ఎరువుల లభ్యతపై సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్...

# అధికారులకు కీలక ఆదేశాలు

- ఎరువుల పరిస్థితిపై సీఎం చంద్రబాబు సమీక్ష
- కలెక్టర్లు, ఎస్పీలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహణ
- రాష్ట్రంలో 77 వేల టన్నులకు పైగా నిల్వలు
- త్వరలో రాష్ట్రానికి మరో 56 వేల టన్నులు
- క్షేత్రస్థాయిలో పర్యటించాలని అధికారులకు ఆదేశం

రాష్ట్రంలో రైతులు ఎరువుల కోసం ఎలాంటి ఇబ్బందులు పడకూడదని, వాటి సరఫరాను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఎరువుల లభ్యత, సరఫరా అంశంపై ఆయన శనివారం జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు,

వివరాలు 2లో..





### సామాన్యుడిలా ట్యాంక్ బండ్‌పై

# సీఎం రేవంత్ రెడ్డి

## భక్తులతో మమేకం.. నిమజ్జనంలో సందడి





- అకస్మాత్తుగా నిమజ్జనం వేడుకలో ప్రత్యక్షమైన రేవంత్ రెడ్డి.. "గణపతి బప్పా మోరియా" అంటూ నినాదాలు
- పరిమిత వాహనాలతో సాదాసీదాగా వచ్చిన రేవంత్ రెడ్డి
- ట్రాఫిక్ క్లియరెన్స్ లేకుండా సామాన్యుడిలా నిమజ్జన ప్రక్రియ పరిశీలన
- "భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి" వేదిక నుంచి భక్తులకు అభివాదం

హైదరాబాద్: హైదరాబాద్ సిటీలో గణేష్ నిమజ్జనాలు నేటితో ముగుస్తుండటంతో సీఎం రేవంత్ రెడ్డి ఎన్టీఆర్ మార్గ్‌కు చేరుకున్నారు. గణేష్ నిమజ్జనాలను స్వయంగా పరిశీలించారు. క్రేన్ నంబర్-5 దగ్గర నిమజ్జనాలను సీఎం కొద్దిసేపు చూసి అక్కడ నుంచి వెళ్లారు. పోలీసులు, సిబ్బందితో నిమజ్జన ఏర్పాట్లపై మాట్లాడారు. సీఎం ఎలాంటి కాన్వాయ్ లేకుండా,

వివరాలు 2లో..

### విద్యుత్ కాంతులతో ట్యాంక్ బండ్ కళకళ..

# కనులపండుగగా గణేష్ నిమజ్జనం..



హైదరాబాద్ లో గణేష్ నిమజ్జనం శోభాయమానంగా సాగుతోంది. శనివారం ( సెప్టెంబర్ 6 ) ఉదయం 6 గంటలకు మొదలైన గణేష్ శోభాయాత్ర వైభవంగా సాగుతోంది. ఖైరతాబాద్ బడా గణేష్, బాలాపూర్ గణేష్ ల నిమజ్జనం చూడటానికి వేల సంఖ్యలో భక్తులు తరలి రాగా.. ట్యాంక్ బండ్ జనసందోహం అయ్యింది. ఈ క్రమంలో సాయంత్రం కాగానే.. ట్యాంక్ బండ్ విద్యుత్ కాంతులతో వెలిగిపోయింది. విద్యుత్ కాంతుల నడుమ గణేష్ శోభాయాత్ర దేదీప్యమాణంగా సాగుతోంది.విద్యుత్ కాంతులతో ట్యాంక్ బండ్ పొడవునా తీరొక్క గణపతులు బారులు తీరిన దృశ్యాలు కన్నులపండుగగా ఉన్నాయని అంటున్నారు భక్తులు.

## టర్మినేట్ అయిన 43 మందికి.. సింగరేణిలో తిరిగి నియామకం

- మొదటి పేజి తరువాయి
వీరంతా గతంలో విధులకు గైర్హాజరు కావడం, అవసరమైన సర్టిఫి కెట్లను సమర్పించకపోవడం వల్ల విధుల నుంచి తొలగించారు. వీరిని తిరిగి విధుల్లోకి తీసుకునే అంశంపై ఇటీవల డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషన ర్, సింగరేణి యాజమాన్యం, గుర్తింపు కార్మిక సంఘం మధ్య ఒప్పందం కుదిరింది. అందులో భాగంగా వారిని తిరిగి సంస్థలోకి తీసుకున్నా రు. అయితే వీరు సంస్థ ఏర్పాటు చేసే హైపవర్ కమిటీ ముందు తమ వివరాలు, ఓవర్ మెన్ సర్టిఫికెట్, గ్యాస్ టెస్టింగ్ ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్లు సమర్పించాల్సి ఉంటుంది. అయితే ఫిట్ నెస్ ఉన్నవారికి నియామకాలు అందిస్తామని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. వీరంతా క్రమ శిక్షణతో పనిచేయాలని కోరారు.

## కవిత ఓ కొరివి దెయ్యం

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆమెను ఓ 'కొరివి దెయ్యం' అంటూ అభివర్ణిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఒకప్పుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చుట్టూ దెయ్యాలు చేరాయని కవితే అన్నారని గుర్తుచేస్తూ, ఆ దెయ్యాల్లో ఆమె కూడా ఒకరని ఆరోపించారు.జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి అధ్యక్షతన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరితో పాటు జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన జూపల్లి, కవితను లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని స్వయంగా కవితే చెప్పిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. "నేను మంత్రి పదవి ఆశించి బీఆర్ఎస్ పార్టీలో కి వెళ్లలేదు. కానీ ఆ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను పూర్తిగా పాతరవేసింది" అని జూపల్లి విమర్శించారు. కవిత ఇప్పుడు కొన్ని విషయాలు దాచిపెడుతూ, మరికొన్ని మూసిపెడుతూ మాట్లాడుతున్నారని, పూర్తి నిజాలు బయటపెట్టడం లేదని ఆయన ఆరోపించారు.

## సామాన్యుడిలా ట్యాంక్ బండ్‌పై సీఎం రేవంత్ రెడ్డి

రెండు మూడు వాహనాల్లో సింపుల్?గా ఎన్టీఆర్ మార్గ్ దగ్గరకు వెళ్లి నిమజ్జనాలను వీక్షించడం విశేషం. ముఖ్యమంత్రి ఆకస్మికంగా అక్కడకు వెళ్లడంతో సీఎంను చూసి సామాన్యులు ఆయనతో కరచాలనం చేసేందుకు ఆసక్తి చూపారు. అందరినీ పలకరిస్తూ.. షేక్ హ్యాండ్ ఇస్తూ ముఖ్యమంత్రి ముందుకు కదిలారు.సామాన్య భక్తులతో సీఎం ఫొటోలు దిగి, సెల్ఫీలు ఇస్తూ అందరితో సరదాగా ఉన్నారు. పోలీసులు అలర్ట్?గా ఉండటంతో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగలేదు. నిమజ్జనాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని పోలీసులకు సూచించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్కడి నుంచి తన వాహనంలో వెళ్లిపోయారు. సీఎం ప్రయాణించిన వాహనంతో పాటు రెండు మూడు వాహనాలు మాత్రమే ఆయన కాన్వాయ్?లో ఉండటం గమనార్హం. సీఎం రేవంత్ రెడ్డి ఆకస్మికంగా చేసిన ఈ పర్యటనతో నిమజ్జనాలకు ట్యాంక్ బండ్ వెళ్లిన భక్తులు పనిలో పనిగా సీఎం రేవంత్ రెడ్డిని కూడా చూశారు.

## పార్టీ అధినేత కేసీఆర్‌తో హరీశ్ రావు భేటీ

మొదటి పేజీ తరువాయి
ఇటీవల హరీశ్ రావుపై కవిత సంచలన ఆరోపణలు చేసిన విషయం విదితమే.

**నాపై కావాలని దుష్ప్రచారం**

తనపై కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. తన రాజకీయ జీవితం తెలంగాణ ప్రజల ముందు తెరిచిన పుస్తకంలాంటిదని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో తన నిబద్ధత అందరికీ తెలుసని వ్యాఖ్యానించారు.

# వెళ్లి రావయ్యా.. బొజ్జ గణపయ్య

నవరాత్రులు పూజలందుకున్న ఖైరతాబాద్ మహా గణనాథుడి నిమజ్జనం పూర్తైంది. నాలుగు గంటల శోభాయాత్ర అనంతరం ఖైరతాబాద్ మహా గణపతిని ఉత్సవ కమిటీ నిమజ్జనం చేశారు. దాదాపు 70 అడుగుల భారీ క్రేన్ సాయంతో.. భక్తుల నినాదాల మధ్య.. బడా గణేశ్ ను గంగమ్మ ఒడికి చేర్చారు. చివరి సారిగా భక్తులు లంబోదరుడిని దర్శించుకున్నారు. భారీ విగ్రహాన్ని పెద్ద క్రేన్ తో నెమ్మదిగా ఎత్తి.. హుస్సేన్ సాగర్ లో వదిలారు.

సెప్టెంబర్ ఉదయం 7:30 గంటలకు ప్రారంభమైన శోభాయాత్ర.. మధ్యాహ్నం 12గంటల వరకు కొనసాగింది. అనంతరం ట్యాంక్ బండ్ క్రేన్ నంబర్ 4 దగ్గర గణనాథుడికి హారతి ఇచ్చి .. మధ్యాహ్నం 2 గంటల లోపే ఖైరతాబాద్ మహా గణపతి నిమజ్జనం కార్యక్రమం పూర్తి చేశారు. లక్షల మంది భక్తులు.. బై బై గణేషా అంటూ వీడ్కోలు పలికారు. మహా గణపతిని హుస్సేన్ సాగర్ లో నిమజ్జనం చేసే అపూర్వ ఘట్టాన్ని కోట్ల మంది టీవీలు, ఆన్ లైన్ ద్వారా వీక్షించారు. గణేష్ నవరాత్రుల్లో కోట్ల మంది భక్తులను దర్శనం ఇచ్చిన ఖైరతాబాద్ గణేషుడు.. ఈ ఏడాదికి బై బై చెప్పారు..

71 ఏండ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఖైరతాబాద్?గణేశుడు ఈ సంవత్సరం శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతి రూపంలో 69 అడుగుల ఎత్తు, 28 అడుగుల వెడల్పుతో భక్తులను ఆకర్షించాడు.నవరాత్రులు పూజలందుకుని భక్తజన కోలాహలం మధ్య గంగమ్మ ఒడికి చేరాడు.

### బాలాపూర్ గణేష్ నిమజ్జనం పూర్తి..

ఖైరతాబాద్ బడా గణేష్ తర్వాత.. అంతే ఫేమస్ అయిన బాలాపూర్ గణేష్ నిమజ్జనం పూర్తయ్యింది. శనివారం సాయంత్రం 6 గంటల తర్వాత నిమజ్జన ప్రక్రియ ముగిసింది. ఆద్యంతం భక్తుల కోలాహలం నడుమ సాగిన శోభాయాత్ర సాయంత్రం 6 గంటలలోపే పూర్తి చేసుకుంది. ఆ తర్వాత భారీ క్రేన్లతో బాలాపూర్ గణేష్ నిమజ్జనం చేశారు. జై బోలో గణేష్ మహారాజ్ కే.. గణపతి బప్పా మోరియా.. బై బై గణేషా.. అంటూ నినాదాలు, కేరింతల నడుమ బాలాపూర్ గణపయ్య నిమజ్జనం జరిగింది.

బాలాపూర్ – ట్యాంక్ బండ్.. శోభాయాత్ర సాగిందిలా:
హైదరాబాద్ నగరంలో ఖైరతాబాద్ బడా గణేష్ తర్వాత అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే బాలాపూర్ గణేష్ శోభాయాత్ర వైభవంగా సాగింది. శనివారం (సెప్టెంబర్ 06) ఉదయం లడ్డూ ప్రసాదం వేలంపాట ముగిసిన తర్వాత.. ప్రారంభమైన శోభాయాత్ర.. భక్తుల కోలాహలం నడుమ ఎంతో వేడుకగా ముందుకు సాగింది. బాలాపూర్ నుంచి బార్కస్ రోడ్డుకు చేరుకున్న గణనాథుడి యాత్ర.. భక్తుల ఆటలు, పాటలు, డ్యాన్సుల నడుమ సాగింది. ప్రత్యేక బ్యాండు మేళానికి భక్తులు శోభాయాత్రలో చిందేశారు. బాలాపూర్ నుంచి కాస్త నెమ్మదిగా కదిలిన యాత్ర.. అక్కణ్నుంచి చంద్రాయణగుట్ట కేశవగిరి, మహబూబ్ నగర్ చౌరస్తా మీదుగా సాగింది.

శోభాయాత్ర కోసం పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సౌత్ జోన్ డీఎస్పీ స్నేహ శోభాయాత్ర ఏర్పాట్లను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ జాగ్రత్తలు తీసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీ బందోబస్తు నడుమ యాత్రను ముందుకు తీసుకెళ్తున్నారు.

చంద్రాయణ గుట్ట నుంచి ఫలక్ నుమా, ఇంజన్ బౌలి, అలియాబాద్ ప్రాంతానికి కాస్త వేగంగానే యాత్ర ముందుకు సాగింది. అక్కడి నుంచి లాల్ దర్వాజా మీదుగా శోభాయాత్ర కదులుతోంది. గణేష్ మరాజ్ కీ జై.. గణపతి బప్పా మోరియా.. అంటూ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు యాత్రలో చిందేశారు.లాల్ దర్వాజా దాటి శాలిబండ పిస్తా హౌస్ చేరుకున్న శోభాయాత్ర.. అక్కడి నుంచి చార్మినార్ కు చేరుకుంది. చార్మినార్ దగ్గర భారీ ప్రదర్శనలు నిర్వహించారు. హైదరాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ ప్రత్యేక ఆహ్వానం పలికారు. అనంతరం అఫ్జల్ గంజ్, ఎంజే మార్కెట్, అబిడ్స్, లిబర్టీ మీదుగా ట్యాంక్ బండ్ చేరుకుంది. ఆ తర్వాత భారీ క్రేన్లతో గణపయ్యను నిమజ్జనం చేశారు.

**రికార్డ్ ధర పలికిన బాలాపూర్ లడ్డూ:**

బాలాపూర్ లడ్డూ ధర రికార్డ్ ధర పలికింది. 116 రూపాయలతో ప్రారంభమైన లడ్డూ వేలం రూ. 35 లక్షలు పలికింది. ఖర్మన్ ఘాట్ కు చెందిన లింగాల దశరథ గౌడ్ రూ. 35లక్షలకు దక్కించుకున్నారు. గత ఏడాది కంటే రూ. 4లక్షల 99 వేలు అధికంగా పలికింది. దశరథ గౌడ్ గత ఆరేళ్లుగా వేలంలో పాల్గొంటూ ప్రయత్నం చేస్తూ ఉన్నారు.. ఈసారి 35 లక్షల రూపాయలకు బాలాపూర్ లడ్డూ ప్రసాదం దక్కించుకున్నారు . బాలాపూర్ లడ్డూ వేలంలో చంపాపేట్ నుంచి మర్రి రవికిరణ్? రెడ్డి, ఎల్బీనగర్?నుంచి అర్బన్ గ్రూప్ కు చెందిన సామ ప్రణీత్ రెడ్డి, కర్మన్?ఘాట్?కు చెందిన లింగాల దశరథ్ గౌడ్, కంచర్ల శివారెడ్డి, కందుకూరు కొత్తగూడానికి చెందిన సామ రామ్ రెడ్డి, పీఎస్ కె గ్రూప్?కు చెందిన మెంబర్స్, చంపాపేట్?కు చెందిన జిట్టా పద్మా సురేందర్ పోటీ పడ్డారు.

లడ్డు వేలం పాట అంటేనే గుర్తుకు వచ్చే బాలాపూర్? గణేశ్..ఈ లడ్డు కోసం ప్రతి సంవత్సరం నిర్వహించే వేలంపై రాష్ట్ర వ్యాప్తంగా ఆసక్తి ఉంటుంది. మొదట భక్తిగా..తర్వాత సెంటిమెంట్?గా..అనంతరం ప్రెస్టీజ్ఇష్యూగా మారిపోయింది. ఏడాదికేడాది ఈ లడ్డు ధర పెరుగుతూ పోతుందే తప్ప తగ్గడం లేదు. 1980లో బాలాపూర్ గణేశ్ ఉత్సవ సమితిని ఏర్పాటు చేసి వినాయకుడిని ప్రతిష్ఠించారు. 1994లో మొదటిసారి లడ్డు వేలం పాట మొదలుపెట్టగా రూ.450కి కొలన్ ?మోహన్?రెడ్డి దక్కించుకున్నారు. ఇప్పటివరకు 30 సార్లు వేలం నిర్వహించారు. 2020లో కరోనా కారణంగా వేలం లేకుండానే అప్పటి సీఎం కేసీఆర్ కు అందజేశారు. 2023లో 36 మంది పాల్గొనగా రూ. 27 లక్షలకు దాసరి దయానంద్?రెడ్డి చేజిక్కించుకున్నారు. గత ఏడాది నలుగురు మాత్రమే పాల్గొనగా, బాలాపూర్?కే చెందిన బీజేపీ లీడర్? కొలన్ ?శంకర్?రెడ్డి అత్యధికంగా రూ.30 లక్షల వెయ్యికి కైవసం చేసుకున్నారు.

## నిజామాబాద్ గణేష్ శోభాయాత్రలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

నిజామాబాద్ లో గణేష్ నిమజ్జన శోభాయాత్రను ప్రారంభించారు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్. జిల్లా కేంద్రంలోని దుబ్బ చౌరస్తా దగ్గర గణేష్ నిమజ్జన శోభాయాత్రను జెండా ఊపి ప్రారంభించారు మహేష్ కుమార్ గౌడ్. ఈ క్రమంలో మీడియాతో మాట్లాడుతూ కీలక చేశారు మహేష్ కుమార్ గౌడ్. పార్టీలకతీతంగా శోభాయాత్ర జరుగుతోందని.. అందరు భక్తి శ్రద్దలతో ఊరేగింపులో పాల్గొంటున్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్రానికి అరిష్టాలు తొలగిపోయి ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని వియకుడిని కోరుకున్నట్లు తెలిపారు మహేష్ కుమార్ గౌడ్.అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం పని చేస్తుందని.. వినాయకుడిని ఆశీస్సులతో ఉండాలని ప్రార్థిస్తున్నానని అన్నారు మహేష్ కుమార్ గౌడ్.

ఇదిలా ఉండగా.. ఈ ఏడాది నిజామాబాద్ జిల్లాలో గణేష్ ఉత్సవాలు చాలా ఖరీదైన వేడుకగా జరిగినట్లు తెలుస్తోంది. భక్తులు పోటాపోటీగా నిర్వహించిన ఈ వేడుకలకు సుమారు రూ. వంద కోట్లకు మించి టర్నోవర్ జరిగినట్లు తెలుస్తోంది. వినాయక విగ్రహాల ఏర్పాటు నుంచి నిమజ్జనం దాకా.. నిర్వాహకులు ఖర్చుకు ఏమాత్రం వెనకాడకుండా నిర్వహించినట్లు తెలుస్తోంది.ఇరవై ఏండ్ల క్రితం ఊరు మొత్తానికి కలిపి ఒకటి, రెండు విగ్రహాలు ఉండేవి. పట్టణాల్లో అయితే గరిష్ఠంగా పది విగ్రహాలు దాటపోయేవి. వీటి సంఖ్య ఇప్పుడు ఏకంగా 7 వేలకు చేరాయి. గణేశ్? నవరాత్రి ఉత్సవాలతో పేదలకు ఉపాధి లభిస్తుంది.

### ఎరువుల లభ్యతపై సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్...

# అధికారులకు కీలక ఆదేశాలు

మొదటి పేజీ తరువాయి
వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఎరువుల నిల్వలపై సమీక్షించి, క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 77,396 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీనికి అదనంగా, రేపు (ఆదివారం) కాకినాడ పోర్టుకు చేరుకోనున్న నౌక ద్వారా మరో 15 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. రాబోయే 10 రోజుల్లో అదనంగా మరో 41 వేల టన్నుల ఎరువుల నిల్వలు రాష్ట్రానికి రానున్నాయని వెల్లడించారు. దీంతో ఎరువుల కొరత అనే ప్రశ్నే ఉత్పన్నం కాదని ప్రభుత్వం స్పష్టం చేసింది.

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, ఎరువుల సరఫరా వ్యవస్థలో ఎలాంటి లోపాలు ఉండకూడదని నొక్కిచెప్పారు. గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది నుంచి జిల్లా కలెక్టర్ల వరకు ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో పర్యటించి, రైతులకు ఎరువులు సక్రమంగా అందుతున్నాయో లేదో పరిశీలించాలని ఆదేశించారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించి, రైతులకు అండగా నిలవాలని ఆయన సూచించారు.

### తాను ఎప్పుడూ మోదీ కి స్నేహితుడినే

# ట్రంప్ యూటర్న్..!!

మొదటి పేజీ తరువాయి
చైనా, రష్యాలతో దోస్తీని పెంపొందించుకుంది. ఈ సందర్భంలో ఏడేళ్ల తర్వాత ప్రధాని మోదీ చైనాలో అడుగుపెట్టారు. ఆ దేశాధ్యక్షుడు షీ జిన్ పింగ్ తో సమావేశం అయ్యారు. ఫలితంగా భారత్- అమెరికా సంబంధాల మధ్య ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. ఈ పరిణామాల మధ్య డొనాల్డ్ ట్రంప్ యూటర్న్ తీసుకున్నట్టే కనిపిస్తోంది. భారత్ సంబంధాలు మరింత బలహీనపడొచ్చని భావిస్తోన్న నేపథ్యంలో ఆయన మెత్తపడ్డారు. తాను ఎప్పుడూ మోదీ కి స్నేహితుడిగానే ఉంటానని, ఆయన గొప్ప ప్రధానమంత్రి అని ప్రశంసించారు. ఇరు దేశాల సంబంధాల పై వస్తున్న ఊహాగానాలకు తెరదించే ప్రయత్నం చేసారు. భారత్- అమెరికా స్నేహ సంబంధాలు ఈ నాటివి కావాని, వాటిని ఎవరూ విడదీయలేరని పేర్కొన్నారు. వైట్ హౌస్ లో ఏర్పాటైన విలేకరుల సమావేశంలో ట్రంప్ మాట్లాడారు. భారత్- అమెరికాల మధ్య ప్రత్యేక సంబంధం ఉందని, దీని పై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ట్రంప్ స్పష్టం చేశారు. భారత్‌ను చైనాకు కోల్పోతున్నామని అనుకోవట్లేదని ఓ ప్రశ్నకు బదులిచ్చారు. మోదీతో తనకు మంచి సంబంధాలున్నాయని, కొన్ని నెలల కిందటే ఆయన ఇక్కడికి వచ్చారని గుర్తు చేశారు. ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యల పట్ల మోదీ సానుకూలంగా స్పందించారు. వీటిని స్వాగతిస్తున్నానని అన్నారు. ట్రంప్ అభిప్రాయాలను పూర్తిగా అభినందిస్తున్నానని పేర్కొన్నారు. ఈ రెండు దేశాల మధ్య సమగ్ర, అంతర్జాతీయ స్థాయి వ్యూహాత్మక భాగస్వామ్యం ఉందని వ్యాఖ్యానించారు. సానుకూల భవిష్యత్ కు దిశా నిర్దేశం చేసే విధంగా మోదీ వ్యాఖ్యలు ఉన్నాయని చెప్పారు. ఇరుదేశాల బంధం మరింత బలపడటానికి ఇది దోహదపడుతుందని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు.

**మోదీ- అమెరికా పర్యటన రద్దు తో ట్విస్ట్**

అమెరికా టారిఫ్ అనంతరం అంతర్జాతీయ కీలక పరిణామాలు వేగంగా మార్పులు చోటు చేసుకుంటూ వస్తున్నాయి. చైనా, రష్యాలతో దోస్తీని పెంపొందించుకుంది భారత్. ఏడేళ్ల తర్వాత ప్రధాని మోదీ చైనాలో అడుగుపెట్టారు. ఆ దేశాధ్యక్షుడు షీ జిన్ పింగ్ తో సమావేశం అయ్యారు. ఫలితంగా భారత్- అమెరికా

సంబంధాల మధ్య ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. ఈ పరిణామాల మధ్య ప్రధాని మోదీ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. అమెరికాలో జరుగనున్న ఐక్యరాజ్య సమితి సర్వసభ సమావేశాల్లో పాల్గొనడానికి వెళ్ళకూడదని నిర్ణయించారు. ఈ అత్యున్నత స్థాయి సమావేశానికి మోదీ కి బదులుగా విదేశాంగ శాఖ మంత్రి సుబ్రహ్మణ్యం జైశంకర్ హాజరు అయి భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ ఏడాది చివర్లో జరిగే క్వాడ్ సమ్మిట్ కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ లో పర్యటించే అవకాశాలు లేకపోలేదు.

# జీఎస్టీ పన్ను తగ్గించినాం

● కొరిజీవనంతో (సగం ప్రాణంతో) ఉన్న దేశ ప్రజలారా !

సెప్టెంబర్ 6 ( సీ కే న్యూస్) మంచిర్యాల జిల్లా అధికార ప్రతినిధి %వా% జలంధర్ :పండుగ చేసుకోండి అని కేంద్ర బీ జే పీ ప్రభుత్వం వారు ప్రకటించారు

బీ సీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో కన్వీనర్ మూల భాస్కర్ గౌడ్ గారు మాట్లాడుతూ

2017లో ప్రవేశపెట్టిన జీఎస్టీ అనే పన్నుల పథకం ద్వారా దేశ ప్రజలను నెలకు లక్ష అరవై వేల కోట్ల నుండి రెండు లక్షల కోట్ల రూపాయల వరకు గత ఎనిమిది సంవత్సరాలుగా పన్నులు వసూలు చేసిన కేంద్ర బిజెపి ప్రభుత్వం ఈ ఎనిమిదేళ్ల తర్వాత ఇప్పుడు ఆ పన్నులను తగ్గించినాము పండగ చేసుకోండి ! అని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మలా సీతా రామన్ గారు కేంద్ర హెూం శాఖ మంత్రివర్యులు శ్రీ అమిత్ షా గారు దేశ ప్రజలను కోరుతున్నారు. అంటే ఈ 8 సంవత్సరాలు దేశ ప్రజలను ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాల నూట ఇరవై కోట్ల మూల వాసీ వారిని ఆర్థికంగా దోపిడీ చేసి కృంగదీసి ఇప్పుడు ఆ "కొరి జీవనంతో " ఉన్న దేశ ప్రజలకు జీఎస్టీ పన్ను తగ్గించి "టానిక్" అందజేసినట్టుగా కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రకటించడం విచిత్రం గా ఉంది.అని భాస్కర్ గౌడ్ గారు అన్నారు

ఈ పన్ను ప్రకటించినప్పుడు కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ గారు ఇది

గబ్బర్ సింగ్ టాక్స్ అని నామకరణం చేశారు.

అనగా గబ్బర్ సింగ్ అనే పాత్ర షోలే సినిమాలో పెద్ద



దోపిడీదారుడు క్రిమినల్ ఆ క్రిమినల్ పాత్ర పేరును ఈ జీ ఎస్ టీ టాక్స్ కు గబ్బర్ సింగ్ టాక్స్ గా నామకరణం చేసినారు.

అలాంటి జీఎస్టీ పన్ను ద్వారా గడిచిన 8 సంవత్సరాలు ఎస్సీ ఎస్టి బీ సీ కులాల 120 కోట్ల దేశ ప్రజలను ఈ జీ ఎస్ టీ పన్ను విధించి ఆర్థికంగా పెద్ద మొత్తంలో దోపిడీ చేసినారు. దేశ మూల వాసి ప్రజలు ఈ విషయాన్ని గ్రహించి కేంద్ర బీ జే పీ ప్రభుత్వానికి కర్రు కాల్చి వాత పెట్టాల్సిన అవసరం ఉన్నదని భాస్కర్ గౌడ్ గారు అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరి చంద్రయ్య గారు, కో కన్వీనర్ కడార్ల నరసయ్య గారు, మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఆడేపు లక్ష్మీనారాయణ గారు, కో కన్వీనర్ బాలసాని శ్రీనివాస్ గౌడ్ గారు, మున్నూరు కాపు సంఘ నాయకుడు అప్పాల జలపతి గారు, జన్నారం మండల బీసీ సంఘం అధ్యక్షుడు గూడ అశోక్ గారు, ప్రధాన కార్యదర్శి సంద గోపాల్ గారు, మంచిర్యాల డివిజన్ మోకు దెబ్బ అధ్యక్షుడు ఒల్లాల నరస గౌడ్ గారు, పొనకల్ మాజీ ఎంపిటిసి రాగుల శంకర్ గారు, బాదం పెల్లి మాజీ ఎం పీ టీసీ కాసెట్టి రాజన్న గారు, జన్నారం మండల ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు ఐలవేణి రవి గారు, మహేంద్ర సంఘం నాయకులు కోడిజుట్టు రాజయ్య గారు, పిల్లి మల్లయ్య గారు, ఖానాపూర్ నియోజకవర్గ కో కన్వీనర్ ఆంద్ర పురుషోత్తం గారు, మున్నూరు కాపు సంఘం పొనకల్ పట్టణ ఉపాధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ గారు, జన్నారం మండల పూసల సంఘం మాజీ అధ్యక్షుడు గుడ్ల రాజన్న గారు, జన్నారం మండల ఒడ్డెర సంఘం అధ్యక్షుడు కుంట మహేష్ గారు పొనకల్ పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడు పొడేటి సతీష్ గౌడ్ గారు, తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ ఒడికి గణనాథుడు.

● వేలంపాటలో రు.18,016 లడ్డును దక్కించుకున్న ఇందుర్తి ఉదయశ్రీ,మధుసూదన్ రెడ్డి దంపతులు.



సి కె న్యూస్, తిరుమలాయపాలెం.తిరుమలయపాలెం మండలంలోని కాకరవాయి గ్రామంలో గణపతి దేవుడి నిమజ్జనం శుక్రవారం వైభవంగా నిర్వ హించారు. 9 రోజులపాటు పూజలందుకున్న విగ్రహాలను నిమజ్జ నానికి తరలించారు. ముందుగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం పలుచోట్ల లడ్డు వేలంపాట నిర్వహించారు.. గణపతి నిమర్జనం సందర్భంగా..

లడ్డు వేలం పాటలో వేద పండితులు నవిలే సురేష్ శర్మ ఆధ్వర్యంలో సుమారు పదిమందికి పైగా వేలంపాటలో పాల్గొనగా కుమ్మరి బజార్లో నిర్వహించిన గణపతి దేవుడు వద్ద ఇందుర్తి ఉదయశ్రీ,మధుసూదన్ రెడ్డి దంపతులు రు.18016 లకు లడ్డును దక్కించుకున్నారు..అనంతరం వీధుల్లో మేళ తాళాలు, డప్పుశబ్దాల మధ్య వినాయ కుడిని ఊరేగించారు. విగ్రహాల ముందు చిన్నపిల్లలు, యువ కులు సంతోషాలతో డ్యాన్స చేశారు. అనంతరం వినాయకుడిని స్థానిక చెరువులలో నిమజ్జనం చేసి గంగమ్మ ఒడికి సాగనంపారు..ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతుల వివరాలు నమోదు



సి కే న్యూస్ .చింతకాని ప్రతినిధి. జి పిచ్చయ్య.రాష్ట్రవ్యాప్తంగా నష్టపోయిన పెసర రైతులు ఆదుకోవాలని ప్రభుత్వం దృష్టి పెట్టింది, ఇందులో భాగంగా చింతకాని మండలం చిన్నమండవ గ్రామంలో వ్యవసాయ అధికారి కళ్యాణి నష్టపోయిన పెసర రైతన్నలను కలిసి వారి పంట పొలాలో ఎంత మేరకు నష్టం జరిగిందని అడిగి తెలుసుకున్నారు... అలాగే రైతులు వద్ద నుంచి ఆధార్ కార్డ్ ,బ్యాంక్ అకౌంట్ , పాస్ బుక్స్ తీసుకున్నారు... ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరిదు రామకృష్ణ , పర్చగని సీతయ్య, కసిమాల అశోక్, రాజశేఖర్, మోచర్ల శివ , మరియు రైతుల పాల్గొన్నారు...

## పత్తికి, మద్దతు ధర ఇవ్వాలి దొండపాటి



సి కే న్యూస్ .రైతులు పండించిన పత్తి పంటకు జాతీయ రైతుల కమిషన్ ఎంఎస్ స్వామినాథన్ కమిషన సిఫార్సు చేసిన సమగ్ర సి2o50 ఖర్చుల సూత్రాన్ని ఉపయోగించి క్వింటాలకు 10,075 రూపాయలు మద్దతు ధర కల్పించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు శనివారం తనికెళ్ల సిపిఐ కార్యాలయంలో గుమ్మడెల్లి సైదేశ్వరరావు అధ్యక్షుతన జరిగిన రైతు సంఘ సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిగుమతులు సుంకాన్ని తొలగించడం వల్ల భారతదేశ అంతట 60 లక్షల పత్తి రైతు కుటుంబాల జీవన ఉపాధి మరింత దెబ్బతింటుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు .బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసేందుకు రైతులపై కక్ష సాధింపు చర్యలను కొనసాగిస్తూ రైతులను ఆందోళన గురిచేస్తుందని ఆరోపించారుచేశారు తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతను బిజెపి ప్రభుత్వమే కారణమని వారి పేర్కొన్నారు అకాల వర్షాలకు తుఫానులకు నష్టమైన పంటలకు నష్టపరిహారం అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని వారు ఆరోపించారు రైతుల వరి ధాన్యాన్ని కి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న బోనస్ ఇంతవరకు ఇవ్వపోవడం దురదృష్టకరమని వారు అన్నారు పండిన పెసలు ప్రభుత్వం మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేయడానికి నిర్లక్ష్యం చేయటం సరైన కాదని వెంటనే మార్క్ ఫెడ్ ద్వారా పెసర పంటను కొనుగోలు చేయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు పంటల భీమా పథకం లేకపోవడం వల్ల రైతులు తమ పంటలు కోల్పోయి ఆర్థికంగా అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే పంటల బీమా పథకాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వారు విజ్ఞప్తి చేశారు రైతులు ఐక్యంగా తమ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు %బా ఖ వీ% ఆధ్వర్యంలో ఈనెల 10న ఖమ్మంలో జరిగే సదస్సు ద్వారా బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ఈ సదస్సులో పోరాట కార్యచరణ రూపొందించడం జరుగుతుందని వారు తెలిపారుఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు బాస నాగరాజు వ్యాసా వెంకటేశ్వర్లు పెద్దమల్ల రత్తయ్య సైదేశ్వర రావు రాములు మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు

## పంట నష్టపోయిన రైతుల వివరాలు నమోదు

సీకే న్యూస్. చింతకాని ప్రతినిధి. జి పిచ్చయ్య:రాష్ట్రవ్యాప్తంగా నష్టపోయిన పెసర రైతులు ఆదుకోవాలని ప్రభుత్వం దృష్టి పెట్టింది, ఇందులో భాగంగా చింతకాని మండలం చిన్నమండవ గ్రామంలో వ్యవసాయ అధికారి కళ్యాణి నష్టపోయిన పెసర రైతన్నలను కలిసి వారి పంట పొలాలో ఎంత మేరకు నష్టం జరిగిందని అడిగి తెలుసుకున్నారు... అలాగే రైతులు వద్ద నుంచి ఆధార్ కార్డ్ ,బ్యాంక్ అకౌంట్ , పాస్ బుక్స్ తీసుకున్నారు... ఈ కార్యక్రమంలో నాగలవంచ సొసైటీ డైరెక్టర్ పర్సగని లక్ష్మణ్ మొగిలి గోపయ్య గుండ్ల మంగారావు , డోకుపర్తి కోటి మరియు రైతుల పాల్గొన్నారు...



## తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎలక్షన్లు ఎప్పుడు పెడతారు



సెప్టెంబర్ 6( సీ కే న్యూస్)మంచిర్యాల జిల్లా జన్నారం మండలం స్థానిక ఎలక్షన్లో సర్పంచి ఎంపీటీసీ జెడ్పిటిసి తొందరగా నిర్వహించాలని మేము డిమాండ్ చేస్తున్నాం గ్రామాలు గ్రామ పంచాయతీలు అభివృద్ధి జరగడం లేదు రోజుకో మాట పూటకో మాట చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు నిర్వహిస్తారో హామీలు ఇవ్వాలి

ఈ నెలలో పెడతామని చెప్తారు మీరే కోర్టుకు వెళ్తారు రిజర్వేషన్ గురించి ఇది ఎంతవరకు కరెక్ట్

రానున్న రోజుల్లో ఈ ప్రభుత్వానికి ప్రజలు.బుద్ధి చెప్తారని తెలియజేస్తున్నాము


బిజెపి జిల్లా.నాయకులు . గోలి చందు గారు మాట్లాడుతున్నారు

## బెల్లంపల్లి గౌరవ శాసనసభ్యులు శ్రీ గడ్డం వినోద్ వెంకటస్వామి గారి ఆదేశాలతో

సెప్టెంబర్ 6 ( సీ కే న్యూస్)బెల్లంపల్లి నియోజకవర్గం//వేమనపల్లి, నెన్నెల,కన్నెపల్లి, భీమినీ మండలాలలో ఉన్న యూరియా కొరతతో రైతులకు తీవ్ర నెలకొందని యూరియా సరఫారా చేసి రైతులను ఆదుకోవాలని అని ఈరోజు మంచిర్యాల జిల్లా కలెక్టర్ గారినీ కలసిన బెల్లంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు వేమనపల్లి మండల మాజీ జడ్పీటీసీ ఆర్, సంతోష్ కుమార్ గారు ,కన్నెపల్లి మండల మాజీ ఎంపీపీ సృజన నర్సింగ రావు గారు,నెన్నెల మండలం గొల్లపల్లి మాజీ ఎంపిటిసి బొమ్మెన హరీష్ గౌడ్,గారు

విన్నపానికి స్పందించిన జిల్లా కలెక్టర్ గారు ప్రస్తుతం సోమవారం నుండి 2000 యూరియా బస్తాలు పంపిణీ చేయాలనీ జిల్లా వ్యవసాయ అధికారికి ఆదేశించారు

జిల్లా కలెక్టర్ గారిని కలిసిన వారిలో వేమనపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ సాబీర్ అలీ, గారు ,కన్నెపల్లి



మండల అధ్యక్షులు ఆంజనేయులు, భీమిని మండల అధ్యక్షులు లక్ష్మి నారాయణ,మాజీ సర్పంచ్ భానేష్ గారు, నాయకులు అజ్జు తదితరులు పాల్గొన్నారు

## ఎరువులను అధిక రేట్లకు అమ్మిన వారిపై చర్య తీసుకోవాలి.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 6. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో మండలంలోని ఎరువుల దుకాణం వారు యూరియాను అధిక రేట్లకు ఇస్తున్నారని విషయం తెలుసుకొని మండల ఏవో దృష్టికి తీసుకెళ్లి వారితో మాట్లాడడం జరిగింది. అలాంటివి ఏమన్నా ఉంటే తక్షణమే చర్యలు తీసుకుంటామని బిజెపి నాయకులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాది రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు లింగస్వామి, సిఎన్ రెడ్డి, బిజెపి జిల్లా నాయకులు కృష్ణ, తానేష, శ్రీనివాస్, నరసింహ, రాములు, పద్మా రెడ్డి, రామ నర్సు, ఆనందు, నాగరాజు, లింగస్వామి, దయాకర్, సైదులు రెడ్డి, హరికృష్ణ , మరియు రైతులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## గురుపూజోత్సవం ఘనంగా చందాయి పేట లో ముఖ్య అతిథిగా తాజామాజీ సర్పంచ్

బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్



సెప్టెంబర్ 06 (సీ కే న్యూస్) చేగుంట

చేగుంట మండలం చందాయిపేట లో, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు కి సన్మానం ఈరోజు చందాయపేట లో గురుపూజోత్సవ కార్యక్రమం నిర్వహించినట్లు స్థానిక తాజామాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ గారు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన...

శ్రీ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్, తాజా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ.

మన జీవితంలో ఉన్నత స్థానం గురువుకు ఇస్తాం.మనల్ని జ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంలో ఒక గురువు కృషి వెలకట్టలేనిది. అటువంటి గొప్ప వ్యక్తులను స్మరించుకుంటూ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా భారతదేశంలో టీచర్స్ డే జరుపుకుంటున్నాము...ఈరోజు చందాయిపేట పీఎం శ్రీ లో 20 మంది ఉపాధ్యాయులను సన్మానించుకోవడం గొప్ప విషయమని, ఈరోజు సన్మానం పొందిన ఉపాధ్యాయుల మీద ఇంకా గురితరమైన బాధ్యత పెరుగుతుందని ఇంకా భవిష్యత్తులో మండలానికి మంచి పేరు తీసుకు రావాలని కోరడమైనది.

ఈ కార్యక్రమంలో సన్మానం పొందిన

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు శంకర్ సార్...

ఈ గురుపూజోత్సవ కార్యక్రమంలో

ప్రధానోపాధ్యాయులు హెచ్ఎం శ్రీ కిషన్,విట్టల్ రెడ్డి. నర్సింలు. అజిత. సిద్ధరాములు.శంకర్. వీణ. సలీం. రాములు. గిరిధర్. దామోదర్. సౌజన్య. యాదగిరి. శ్రీనివాస్. బంగారయ్య ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కరణం సుధాకర్ కి నివాళు లర్పించిన ఖమ్మం జిల్లా పార్లమెంటు టిడిపి కన్వీనర్ వాసిరెడ్డి రామనాథం.



సి కె న్యూస్.చింతకాని ప్రతినిధి జి పిచ్చయ్య:చింతకాని మండలంపాతర్లపాడు గ్రామానికి చెందిన కరణం సుధాకర్ రావు అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకరం దురదృష్టకరం సౌమ్యుడు స్నేహశీలి అందరితో కలివిడిగా ఉండే సుధాకర్ ఈరోజు మన మధ్య లేకపోవడం తీరని లోటుగా భావిస్తున్నాము ఈరోజు వారి భౌతికకాయాన్ని ఖమ్మం జిల్లా పార్లమెంటరీ టిడిపి కన్వీనర్ మీ వాసిరెడ్డి రామనాథం సందర్శించి వారికి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చడం జరిగింది వారికి ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేసినారు మండల టిడిపి అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాస్ రావు మాజీ అధ్యక్షులు నున్న తాజుద్దీన్ గ్రామ అధ్యక్షులు తాళ్లూరి శేషయ్య మండేపూడి రామకృష్ణ తాళ్లూరి రాము ముప్పాళ్ళ కోటయ్య దాసరి లక్ష్మీనరసయ్య మల్లది సుధాకర్ మృతదేహానికి నివాళులు అర్పించారు తదితరులు పాల్గొన్నారు

# వయోవృద్ధుల సంరక్షణ, సంక్షేమంపై కేసులను ఆన్ లైన్ పోర్టల్ ద్వారా దాఖలు చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



సెప్టెంబర్ 6, ( సీ కే న్యూస్)వయోవృద్ధుల సంరక్షణ, సంక్షేమంపై చేసే కేసులను ఆన్ లైన్ పోర్టల్ ద్వారా దాఖలు చేయవలసి ఉంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ మెయింటెనెన్స్ అండ్ వెల్ఫేర్ యాక్ట్ - 2007, రాష్ట్ర నియమావళి 2011 ప్రకారం ఇకపై వయోవృద్ధుల సంరక్షణ సంక్షేమం కోసం దాఖలు చేసే కేసులు తెలంగాణ సీనియర్ సిటిజన్స్ మెయింటెనెన్స్ కేసెస్ మానిటరింగ్ సిస్టమ్ (టి.ఎస్.సి.ఎం.ఎం.ఎస్.) ఆన్లైన్ పోర్టల్ ద్వారా / మీసేవ కేంద్రాల ద్వారా దాఖలు చేయవలసి ఉంటుందని తెలిపారు. ఆన్లైన్ లో కేసులు దాఖలు చేసే విధానాన్ని ప్రభుత్వం పూర్తిగా నిలిపివేసిందని, ఈ నేపథ్యంలో టి.ఎస్.సి.ఎం.ఎం.ఎస్. పోర్టల్ వినియోగం గురించి విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు. సీనియర్ సిటిజెన్లు తమ హక్కులను రక్షించుకోవడానికి, సమస్యల పరిష్కారం కోసం పోర్టల్ వేదికను వినియోగించుకోవాలని తెలిపారు.

మంచిర్యాల జిల్లా పౌరసంబంధాల అధికారిచే జారీ చేయనైనది

## కనివిని ఎరుగని రీతిలో రికార్డు స్థాయిలో షాద్ నగర్ గణేష్ లడ్డూ వేలం..

- వేలం పాటలో రూ.8,15,111/-లతో దక్కించుకున్న మనీశ్వర్,గగన్.
- మనసులు దోచుకున్న కేరళ బ్యాండ్ మేళాలు.!





సి కె న్యూస్ షాద్ నగర్:సెప్టెంబర్ 6:షాద్ నగర్ లో అందరి దృష్టిని ఆకర్షించేలా ఈసారి గణేశుడి లడ్డూ వేలంపాట పూర్తైంది.పట్టణంలోని క్రిస్టియన్ కాలనీలో ఉన్న గణేష్ లడ్డూ వేలం 8,15,111/-రూపాయలతో కనివిని ఎరుగని రికార్డు సాధించి,అందరిని అకర్శించింది.షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని క్రిస్టియన్ కాలనీలో ఎస్విసి.టీం సభ్యుల ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణేష్ మండపంలో 9 రోజులు భక్తి శ శ్రద్దలతో పూజలు నిర్వహించిన అనంతరం టీం కాలనీ పెద్దల సమక్షంలో నిర్వహించిన లడ్డు వేలంపాటలో కనివిని ఎరుగని రితిలో షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో రికార్డ్ స్థాయిలో వేలంపాట 815111 మనీశ్వర్,గగన్ సొంతం చేసుకుని,కాలనీ పెద్దలు ఒగ్గు కిషోర్, జగదీశ్వర్ సింగ్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది..అనంతరం తాళాలతో మరియు కేరళ బ్యాండ్ తో ఎంతో అట్టాహాసంగా అంగరంగ వైభవంగా ప్రతి ఒక్కరి మనసులు దోచుకున్నారు.ఈ కార్యక్రమంలో ఒగ్గు కిషోర్,జగదీశ్వర్ సింగ్ ,రాజేష్ రెడ్డి,మనపటి ప్రశాంత్ టీచర్,ఇష్ణమతి శివ కుమార్,మనపటి శ్రీకాంత్, మనపటి ప్రదీప్,మెకానిక్ కుమార్,అగ్గనూర్ బసవేశ్వర్,బెంది సాయి మనీష్ రెడ్డి,వంశి రెడ్డి,చందు,గగన్,అగ్గునూరు కేదారేశ్వర్ (చింటూ )సాకేత్,నాని, సాయి పాల్గొన్నారు...

## జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా జి,రాధ



సెప్టెంబర్ 06 (సీ కే న్యూస్) చేగుంట

మెదక్ జిల్లాలో కలెక్టర్ ఆఫీసులో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల ప్ర దినోత్సవం జరిగింది. చేగుంట మండల కేంద్రంలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న జి రాధ స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ ఎన్నికైన సందర్భంగా వారిని మెదక్ జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధా కిషన్, ఎమ్మెల్సీలు మల్క కొమురయ్య, అంజిరెడ్డి, అడిషనల్ కలెక్టర్ నగేష్ చేత సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా చేగుంట ఎంఈఓ నీరజ, తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రావుల వెంకటేష్, తంగేళ్ళపల్లి కృష్ణమూర్తి, పట్లూరి యాదగిరి, రేఖ, ప్రభాకర్, దేశపతి కృష్ణమూర్తి, ఉపాధ్యాయ బృందం తదితరులు అభినందనలు తెలియజేశారు,

# ఈ నిర్ణయం చారిత్రక ముందడుగు.



సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 6. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం.

రైతులకు, పేదలకు, మహిళలకు ఉపయోగపడే వస్తువుల పైన జీఎస్టీ (వస్తు పన్ను) తగ్గింపుకు హర్షిస్తూ గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి పాలాభిషేకం భారతీయ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షులు శ్రీ బో ళ్ల సుదర్శన్ గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. సుదర్శన్ మాట్లాడుతూ గౌరవ నరేంద్ర మోడీ గారు పాలనపరంగా పేద ప్రజలకు వారి స్థితిగతులకు అనుగుణంగా పరిపాలన సాగించడం ఈ దేశ ఆర్థిక పురోగతికి నిదర్శనం. రైతులు, విద్యార్థులు, గృహ ఉపకరణాలు , మహిళలు వాడే కుట్టుమిషన్లు, యంత్రాల పైన పన్ను తగ్గించి వారు ఆర్థికంగా ఎదుగుటకు ఈ తగ్గించిన పన్ను చాలా వాళ్ళ ఎదుగుదలకు , మరియు వాళ్ళ జీవితాల్లో మార్పు తీసుకొస్తుందని తెలియజేశారు. ఇటీవల ఎరుకల సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా ఎన్నికైన అరూరు గ్రామానికి చెందిన బోధుగుల భాగ్యమ్మ గారిని మండల శాఖ నుండి సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి గారు ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బందారపు లింగస్వామి, సిఎన్ రెడ్డి, బిజెపి జిల్లా నాయకులు రాచకొండ కృష్ణ, బంధారపు రాములు ,కందుల తానేష, మంద నరసింహ, బచ్చు శ్రీనివాస్, మైసొల్ల రామనర్స్, మాజీ ఉపసర్పంచ్ మైసొల్ల మచ్చ గిరి, బోడిగి ఆనంద్, మండల నాయకులు రావుల పద్మా రెడ్డి , ఆవుల శీను,లోడే లింగస్వామి , గంగాధరీ దయాకర్, మందుల నాగరాజు, రేగురి అమరేందర్, ఎదురు గట్లవెంకటేశం, పల్లెర్ల నరసింహ, బోధుగుల భాగ్యమ్మ , మందడి రంజిత్ రెడ్డి, అమనగంటి శివ, కొత్త రామ చంద్రం, మాటూరు పెద్ద కిట్టు, ఎర్రవోలు జంగయ్య, కీర్తి వెంకటేశం, రేగుశ్రీధర్, జనార్దన్ రెడ్డి, వేనురెడ్డి, రామకృష్ణ, లాలయ్య, లింగస్వామి, రమేష్, సైదులు రెడ్డి వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## సమాజాన్ని ప్రతిపదంలో నడపడంలో ఉపాధ్యాయులదే ప్రధాన పాత్ర .




**ధర్మసాగర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి అనిల్ కుమార్**




సి కె న్యూస్ సెప్టెంబర్ 6 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్

ధర్మసాగర్ మండల స్థాయి" ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల కార్యక్రమం" ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గల "టీచింగ్ లెర్నింగ్ సెంటర్ లో" "ధర్మసాగర్ మండల విద్యాధికారి డాక్టర్ రామ్ దాన్ అధ్యక్షతన ధర్మసాగర్ జిల్లా పరిషత్ బాలుర పాఠశాల కాంప్లెక్స్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ,ధర్మ ప్రకాష్ సమన్వయకర్తగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ధర్మసాగర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి అనిల్ కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రస్తుతం ఉపాధ్యాయులు చాలా సంక్లిష్ట పరిస్థితుల్లో తమ విద్యా సేవలను అందిస్తున్నారు . నిత్యం బోధనపరంగా ఎన్నెన్నో సవాలను ఎదుర్కొంటున్నారు. విద్యార్థుల శ్రేయస్సు ముఖ్యంగా ,సమాజ ప్రగతిలో భాగస్వాములు అవుతున్నారని అన్నారు. ధర్మసాగర్ మండలంలోని వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న 17 మంది ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించి అవార్డులు ఇచ్చారు. సీనియర్ తెలుగు ఉపాధ్యాయులు ఉమాదేవి వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థుల బృంద స్వాగత నృత్యం ఆహుతులందరినీ అలరించినది. ఉపాధ్యాయులు సునంద ,శైలజ, సురేష్ ,ఇన్నారెడ్డి ,యాస్మిన్, సత్యనారాయణ, ,సునీత, శ్యాంసుందర్ రెడ్డి, బాపురావు, రాజు, హిమబిందు, రగోతం రెడ్డి ,పూల్ సింగ్, అనిల్ సురేష్ ,పద్మలు అవార్డులు పొందిన వారిలో ఉన్నారు. అవార్డు ఉత్సవం విజయవంతం చేయడంలో ధర్మసాగర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు వాలంటీర్లుగా సేవలందించారు. ఆ పాఠశాల ఉపాధ్యాయులు సురేష్, పద్మజ, ప్రసన్న ,రమ్యశ్రీ లతో కూడిన లాజిస్టిక్ కమిటీ విశేష సేవలందించారు.

# సోషల్ మీడియా వదంతులు నమ్మదు.

- మండలంలో సమస్యల పరిష్కారం కోసమే.
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను కలిసిన మాట వాస్తవం పెంట్యాల పుల్లయ్య.

సి కె న్యూస్. చింతకాని ప్రతినిధి . జి పిచ్చయ్య: చింతకాని మండలంలో రాజకీయం ఒక్క సారిగా వేడెక్కింది ఖమ్మం జిల్లాలో తెలుగుదేశం పార్టీ ఏర్పడిన నాటి నుండి తుమ్మల ప్రధాన అనుచరుడిగా అప్పటి ముఖ్య మంత్రి నందమూరి తరక రామరావు నుండి నారా చంద్రబాబు నాయుడు హయాం వరుకు తెలుగుదేశం పార్టీ లో మచ్చ లేని నాయకుడిగా తన దైన శైలిలో ప్రజా సమస్యల పై పోరాటం చేస్తూ రాష్టం విడిపోయిన తరుణంలోను ఆరోజు రాజకీయ కాలానుగుణంగా తుమ్మల వెంట తన రాజకీయ ప్రయాణం తెలుగు దేశం నుండి అప్పటి తెలంగాణా రాష్ట్ర సమితి(టిఆర్ఎస్) పార్టీ లో చేరి మండల ప్రజల సమస్యల పై పోరాటం చేస్తూ వయసు సహకరించక పోయిన మండలంలో మంచి పేరు సంపాదించుకున్న నాయకుడు పెంట్యాల పుల్లయ్య.ఈరోజు మండలంలో ఒక్కసారిగా పార్టీ మారుతున్నటు వస్తున్న వార్తలను కొట్టి పారేశారు.

పెంట్యాల పుల్లయ్య ప్రజలకు సోషల్ మీడియా వదంతులు నమ్మదు అని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు మరియు విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క ని కలిసిన మాట వాస్తవం అని మండలంలో ప్రజా సమస్యల పరిష్కారం మల్లు భట్టి విక్రమార్క కి పాలు వినతులు అందించారు.మండల వ్యాప్తంగా యూరియా కొరత నేపథ్యంలో చింతకాని మండలానికి యూరియా బ్యాగుల కేటాయింపులు కొంతమేర పెంచాలని మరియు రెండు గ్రామాలకు కలిపి ఒక సొసైటీ గోడౌన్లను ఏర్పాటు చేయాలని,ప్రొద్దుటూరు గ్రామంలో మరియు మండలంలోని మరికొన్ని గ్రామాల్లో అర్హులైన నిరుపేదలకి కొంతమందికి ఇల్లు అందలేదు. ఇందిరమ్మ ఇల్లు మరికొన్ని కేటాయింపులు ప్రొద్దుటూరు గ్రామానికి మరియు మండలంలో ఆయా గ్రామాలకు పెంచాలని,ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ప్రొద్దుటూరు గ్రామంలో వెనక్కి వెళ్ళిపోయాయి.వాటిని తిరిగి ఇప్పించాలని,స్వగ్రామం ప్రొద్దుటూరు తోపాటు ఆయా పంచాయతీల్లో నిధులు కొరతతో అభివృద్ధి, పారిశుధ్యం కొంతమేర వెనకబడుతుంది అని ఎమ్మెల్యే ఫండ్స్ ద్వారా మా గ్రామానికి మరియు మండలంలోని గ్రామాలకు పంచాయతీలకు విరివిగా నిధులు కేటాయించాలని పలు అంశాలపై మాత్రమే రాష్ట్ర డిప్యూటీ సీఎం కి వినతి పత్రం అందజేశాను అని పెంట్యాల పుల్లయ్య తెలిపారు ఇందులో ఎలాంటి రాజకీయ ప్రస్తావన జరగలేదు అని మండల ప్రజలు మరియు సానుభూతి పరులకు తెలిపారు.



# జీఎస్టీ తగ్గింపు సామాన్యుడికి లబ్ది.



సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 6. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం. రైతులకు, పేదలకు, మహిళలకు ఉపయోగపడే వస్తువుల పైన జీఎస్టీ (వస్తు పన్ను) తగ్గింపుకు హర్షిస్తూ గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి పాలాభిషేకం భారతీయ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షులు శ్రీ బో ళ్ల సుదర్శన్ గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. సుదర్శన్ మాట్లాడుతూ గౌరవ నరేంద్ర మోడీ గారు పాలనపరంగా పేద ప్రజలకు వారి స్థితిగతులకు అనుగుణంగా పరిపాలన సాగించడం ఈ దేశ ఆర్థిక పురోగతికి నిదర్శనం. రైతులు, విద్యార్థులు, గృహ ఉపకరణాలు , మహిళలు వాడే కుట్టుమిషన్లు, యంత్రాల పైన పన్ను తగ్గించి వారు ఆర్థికంగా ఎదుగుటకు ఈ తగ్గించిన పన్ను చాలా వాళ్ళ ఎదుగుదలకు , మరియు వాళ్ళ జీవితాల్లో మార్పు తీసుకొస్తుందని తెలియజేశారు. ఇటీవల ఎరుకల సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా ఎన్నికైన అరూరు గ్రామానికి చెందిన బోధుగుల భాగ్యమ్మ గారిని మండల శాఖ నుండి సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి గారు ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బందారపు లింగస్వామి, సిఎన్ రెడ్డి, బిజెపి జిల్లా నాయకులు రాచకొండ కృష్ణ, బంధారపు రాములు ,కందుల తానేష, మంద నరసింహ, బచ్చు శ్రీనివాస్, మైసొల్ల రామనర్స్, మాజీ ఉపసర్పంచ్ మైసొల్ల మచ్చ గిరి, బోడిగి ఆనంద్, మండల నాయకులు రావుల పద్మా రెడ్డి , ఆవుల శీను,లోడే లింగస్వామి , గంగాధరీ దయాకర్, మందుల నాగరాజు, రేగురి అమరేందర్, ఎదురు గట్లవెంకటేశం, పల్లెర్ల నరసింహ, బోధుగుల భాగ్యమ్మ , మందడి రంజిత్ రెడ్డి, అమనగంటి శివ, కొత్త రామ చంద్రం, మాటూరు పెద్ద కిట్టు, ఎర్రవోలు జంగయ్య, కీర్తి వెంకటేశం, రేగుశ్రీధర్, జనార్దన్ రెడ్డి, వేనురెడ్డి, రామకృష్ణ, లాలయ్య, లింగస్వామి, రమేష్, సైదులు రెడ్డి వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# పెసర పంటను పరిశీలించిన వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయ్ చంద్ర



సీ కే న్యూస్ .చింతకాని ప్రతినిధి. జి పిచ్చయ్య:శనివారం రోజున సహాయ వ్యవసాయ సంచాలకులు మధిర స్వర్ణ విజయ చంద్ర గారు చింతకాని మండలంలో పర్యటించడం జరిగింది దీనిలో భాగంగా పందిళ్ళపల్లి గ్రామంలో పంటలను పరిశీలించడం జరిగింది పెసర పంటను పరిశీలిస్తూ రైతులందరూ కూడా తగిన సమయంలో పంటలను వాతావరణ అనుకూలతను బట్టి పంట కోతలను చేసుకోవాలి పత్తి పంట పొలాలలో నిల్వ ఉన్న నీటిని వెంటనే తొలగించాలని పంటలో రోగ నిరోధక శక్తిని పెంచడానికి మరియు తక్షణ రికవరీ కొరకు 13-0-45 నీటిలో కరిగే ఎరువులు ఒక లీడర్ నీటికి ఐదు నుంచి పది గ్రాములు చొప్పున పిచికారి చేయాలి మరియు రైతులందరూ కూడా నానో యూరియాను వాడాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్ మానస గారు వ్యవసాయ విస్తీర్ణ అధికారి బి కార్తీక్ మరియు రైతులు పాల్గొనడం జరిగింది

cknews@gmail.com


# బీసీలకు మోసం జరుగుతుంటే కళ్ళకు గంతలు కట్టుకున్న ప్రజా సంఘాలు.!

- రిజర్వేషన్లల పేర్లతో మరోసారి బీసీలకు మోసం?
- బీసీలు మోనం వీడండి..లేకుంటే రాజకీయ అధికారానికి మరింత దూరం కాక తప్పదు.
- బీసీలపై రాజకీయ పార్టీల,పాలకుల సవతి తల్లి ప్రేమ.!
- ఓటు వేయడానికి తప్ప ఒరిగేదేమి లేదు.!
- కులాల పేరుతో చిల్చుతున్న రాజకీయ పాలకులు.
- 42 శాతం రిజర్వేషన్ ఇస్తామన్నవారికి ఉప రాష్ట్రపతి పదవికి బీసీలు అర్హులు కారా?
- బీసీలు మేల్కొకపోతే ఇకముందు పదవులు,అధికారాలకు దూరం అవ్వక తప్పదు.
- విశ్లేషకులు,వక్తలు,సీనియర్ రాజకీయ పండితుల హెచ్చరికలు.
- నియోజకవర్గ బీసీ సేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖర అప్ప



సి కె న్యూస్ షాద్ నగర్:సెప్టెంబర్ 6:చెల్లని రూపాయికి గీతలు ఎక్కువ అన్నట్లుగా ఉంది తెలంగాణలో బీసీల వ్యవహారం...ఒకవైపు అధికార పార్టీ బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇస్తామంటూనే మరోవైపు ఉపరాష్ట్రపతినీ వారికి నచ్చిన రెడ్డి సామాజిక వర్గానికి దక్కాలని చూస్తుంటే ఇది తెలియక కొంతమంది వారికి వత్తాసు పలుకుతు సభలు,సమావేశాలకు తెరలేపితే ఇది తెలియని ఇంకోందరు వారికి మద్దతుగా ఉంటూ అదేదో సామెత అన్నట్లుగా ఎక్కడా ఆహారం దొరకకపోతే ఆకలేసినప్పుడు తల్లిపాము పిల్లపామును తిన్నట్లు బీసీలను బీసీలతోనే నాశనం చేసే ప్రక్రియకు కొంతమంది అధికార దాహం పాలకులు తెరలేపారనేదాంట్లో ఎలాంటి సందేహం లేదని చెప్పుకోవచ్చు అనేదానికి ప్రస్తుతం తెలంగాణలో జరుగుతున్న సంఘటనలు,ఉదంతాలే నిదర్శనం,ఉదాహరణలు.పాపం ఇవన్నీ తెలియని చాలామంది బీసీలు కొంతమంది చేతిలో బంది అయ్యి నిర్వీర్యం అవుతుండటం బాధాకరం...సమావేశాలు పెట్టిన ప్రతిసారి పాలకులు,నాయకులు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామంటూనే,దేశ ఉన్నత హోదాలో ఉన్న ఉప రాష్ట్రపతి పదవికి బీసీలు అర్హులు కారా? అంటూ ప్రశ్నిస్తున్నారు..రిజర్వేషన్ ల పేర్లతో మరోసారి బీసీల(కులాల)మధ్య చిచ్చు పెడుతున్నారనే విమర్శలు ఉండనే ఉన్నాయి...ఇకనైనా బీసీలు మోనం వీడండి..లేకుంటే రాజకీయ అధికారానికి మరింత దూరం కాక తప్పదని విశ్లేషకులు చెబుతున్నారు..రాబోయే ,రోజుల్లో బీసీలు ఓటు వేయడానికి తప్ప ఒరిగేదేమి లేదని హెచ్చరిస్తున్నారు.స్థానికులకు అవకాశం ఉందా? అంటూ ప్రశ్నిస్తున్నారు మరి కొంతమంది బీసీ ప్రజా సంఘాలు,రాజకీయ నాయకులు...రౌండ్ టేబుల్,సమావేశాల పేర్లతో బీసీలే బీసీలకు ద్రోహం చేస్తున్న వారికి దూరంగా ఉంటూ,మనల్ని మనం కాపాడుకోవాలని కోరుతున్నారు అనుభజ్ఞులైన రాజకీయ పండితులు,విశ్లేషకులు.ఏదైమైనా పాలకులు బీసీ లపై సవతి తల్లి ప్రేమ చూపిస్తేన్నారనేది ఇంకా చాలామంది నాయకులు,బీసీ ప్రజా సంఘాలు,విద్యార్థులు,యువత,మహిళలు తెలుసుకోవాల్సిన అత్యవసరం ఉంది...

# అయ్యప్ప దేవాలయం అకారంలో ప్రతిష్టించిన గణణాతుని విగ్రహానికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు

- ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన శ్రీశ్రీశ్రీ గిరీషన్ నాయర్ గురుస్వామి
- కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- తన గాత్రంతో అందరినీ సమ్మోహపరిచిన వావిలాల హరిజీవన్
- వేలంపాటలో 4,11,111/- రూపాయలకు లడ్డూను దక్కించుకున్న పోల శశిధర్ గుప్తా



సి కె న్యూస్ షాద్ నగర్:సెప్టెంబర్ 6:ప్రతి సంవత్సరం కార్తీక మాసం వచ్చిందంటే చాలామంది భక్తులు అయ్యప్ప స్వామి మాలలు ధరించి అయ్యప్ప స్వామికి నిత్య పూజలు చేస్తూ స్వామియే అయ్యప్ప శరణం అయ్యప్ప అని వేడుకుంటూ నియమ నిష్ఠలతో అయ్యప్పను ఆరాధించడం మనమందరం చూస్తూనే ఉంటాం. కానీ ఈ సంవత్సరం భాద్రపద మాసంలోనే అయ్యప్ప ఆలయ రూపంలో గణపతి మండపాన్ని ఏర్పాటు చేసి గణపతి విగ్రహాన్ని ప్రతిష్టింపజేసి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తూ రెండు నెలల ముందుగానే విజయనగర్ కాలనీకి చెందిన దోస్థాన గణేష్ మండలి వారు అయ్యప్ప రూపంలో గణపతిని నియోజకవర్గ వాసులకు పరిచయం చేశారు. పార్వతి పుత్రా గణపయ్యా శంకర సుతుడా గణపయ్య అంటూ గణపయ్యకు నవరాత్రి ఉత్సవాలు సంబరంగా జరిపించారు. నిన్న రాత్రి దోస్తానా గణేష్ మండల్ విజయనగర్ కాలనీ వారు ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యి గణపతి ఉత్సవాలలో సంతోషంగా పాల్గొని తీర్థప్రసాదాలు సేవించారు. అనంతరం అయ్యప్ప గురు స్వామి శ్రీశ్రీశ్రీ సతీష్ నాయర్ కుమారుడు గిరీషన్ నాయర్ ఆధ్వర్యంలో అయ్యప్ప పూజా విధానంలో గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించగా తరువాత జరిగిన భజన కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు అయ్యప్ప మరియు గణపతి పాటలు పాడి హోరెత్తించారు. అయ్యప్ప స్వామి పూజల్లో, భజన, కీర్తనలలో తన గాత్రంతో ఎంతోమంది అయ్యప్ప భక్తులను పులకరింపజేసిన కొత్తూరు ప్రజా దర్బార్ పాత్రికేయుడు హరి జీవన్ వావిలాల ఈ భజన కార్యక్రమంలో భక్తి రసమైన అయ్యప్ప స్వామి భక్తి గీతాలు ఆలపించి భక్తులను ఉర్రూతలూగించి, అయ్యప్ప స్వామి పై ఆయనకున్న భక్తి ప్రపత్తులను తెలియజేసి, అక్కడికి విచ్చేసిన భక్తులను సమ్మోహ పరచాడనంలో అతీయోశక్తి లేదు. ఆయనతోపాటు అయ్యప్ప స్వామి గీతాలు ఆలపించిన వారిలో కావేటి వీర మల్లేష్, లింగా రెడ్డి గూడ రమేష్ గౌడ్, సురేందర్ రెడ్డి, జంగయ్య, నర్సింహ, నిరంజన్ గౌడ్ లు ఉన్నారు. అనంతరం జరిగిన నవరాత్రి పూజల ప్రసాదం గణపతి లడ్డును 4,11,111/- రూపాయలకు విజయనగర్ కాలనీకి చెందిన పోల శశిధర్ గుప్తా కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరి విశ్వం, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అగ్గనూరి బస్వం, అశేష సంఖ్యలో భక్తజనం, దోస్తానా గణేష్ మండల్ సభ్యులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు..

# పెన్షన్ దారుల ముఖ్య సమావేశం, ర్యాలీ,

సెప్టంబర్ 08 (సీ కే న్యూస్) చేగుంట
సోమవారం నాడు జరుగు ముఖ్య సమావేశం లో వికలాంగులు, చేయూత పెన్షన్ దారులకు అండగా మెదక్ జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి, విహెచ్పిఎస్ నాయకులు పాల్గొంటారు. వికలంగులు. అసర పెన్షన్ దారులు, చేనేత, గీతా, ఓంటరి మహిళలు అదిక సంఖ్యలో పాల్గోని అందరు కలిసి కలక్టరేటు వరకు ర్యాలి ఉంటుంది అని కావున అందరు పాల్గొని దీనిని జయప్రదం చేయండి. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ చేగుంట మండల అధ్యక్షులు కొలుపుల రామస్వామి మండల కోశాధికారి బక్కసాయిబాబా, వికలాంగుల ఆరాధ్య దైవం చేయూత పెన్షన్ దారుల ఆశాజ్యోతి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు

ఎమ్మార్పీఎస్ మెదక్ష్ జిల్లా అధ్యక్షులు చేట్లపలీ యదగిరి మాదిగ, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు ఉషనగల్ల మురళి మాదిగ. వి హెచ్ పి ఎస్ ముఖ్యనాయకులు వస్తున్నారు.

ఎమ్మార్పీఎస్ చేగుంట మండల అద్యక్షులు కొలుపుల రామస్వామీ మాదిగ సామజిక ఉద్యమనామస్కారలతొ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచాలని వికలాంగుల పెన్షన్ ను రూ 4000 వేల నుండి రూ 6000 వేలకు, కండరాల వ్యాధి గలవరికి రూ.15000 /-, వృద్దులు,వితంతువులు,ఒంటరిమహిళలు, బిడీ కార్మికులు. చేనెత కార్మికులు, గీత కార్మికులు ఇలా అన్ని రకాల చేయూత పెన్షన్ దారులకు రూ,2000వేల, నుండి 4000 వేలకు పెంచాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమంలో భాగంగా వచ్చేనెల 12,వ తేదీన చేగుంట మండలంలో



వికలాంగులు, చేయూత పెన్షన్ దారుల ముఖ్యసమవేశం. ర్యాలీ తాసిల్దార్ కార్యలయం వరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. చేగుంట మండల పరిధిలో ఉన్న వికలాంగులు, అన్ని రకాల చేయూత పెన్షన్ దారులు ఈ సభకు తరలిరావాలని

పిలుపునిచ్చారు. తేదీ:21-09-25. నుండి 26-09-25 వరకు చేగుంట మండలంలో ప్రతి గ్రామ పంచాయతీ కార్యలయం ముందు దిక్షలు ఉంటాయి తెలిపినారు. ఈ పిలుపు కార్యక్రమం లో పాల్గొన్నవారు ఎమ్మార్పీఎస్ చేగుంట మండల అధ్యక్షులు కొలుపుల రామస్వామి మాదిగ. మండల కోశాధికారి బక్కసాయిబాబా, జిల్ల నాయకులు పట్నం బాల నరసింహులు,ఓరుగంటి అశోక్.

మండల కార్యదర్శి గునీ శ్రీను.

మండల ఉపాద్యక్షుడు నీల రాములు. మండల. సలహా దారులు కొన్మండ శంకర్.సూంచుబాబు. తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ లో లాంబాడీలు ఎస్ టి జాబితాలో ఉండటం చట్టబద్ధమే



- ఖబడ్దార్ తెల్లం, సోయం
- రాజకీయ లబ్దికోసం అన్నదమ్ముల మధ్య చిచ్చు పెడితే మాజీలు అవ్వడం ఖాయం
- రాజకీయంగా దెబ్బ తిన్న సోయి లేదా సోయం
- చరిత్ర తెలుసుకో తెలివి లేని తెల్లం
- లంబాడ నాయకులు జర్పుల బాలాజీ నాయక్

సి కె న్యూస్ ప్రతినిధి:తెలంగాణ రాష్ట్రములో అమయాకమైన గిరిజన ప్రజల జీవితాలతో ఆడుకోవాలని చూస్తున్నారా? రాజకీయలు చేయడానికి ఇది తప్ప వేరే మార్గమేలేదా? లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వకుండా రాజకీయ కుట్ర చేస్తున్న నేతలకు రాబోయే రోజుల్లో గుణపాఠం చెబుతామని లంబాడా నాయకులు బాలాజీ నాయక్ హెచ్చరించారు. అన్నదమ్మూళ్ల ప్రశాంతంగా జీవిస్తున్న గిరిజన తెగల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారు తెలంగాణ లో లంబాడీల జనాభా ఎంత? ఉన్న ఎమ్మెల్యే లు ఎంత? మీ జనాభా ఎంత ? మీ ఎమ్మెల్యేలు ఎంత మంది ఉన్నారు కనిపించడం లేదా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు .మాకు మంత్రి పదవి ఇవ్వకుండా మంత్రి సీతక్క గిరిజన కోటలో మంత్రిగా లేరా? లాంబాడీలు ఆదివాసీల మధ్య చిచ్చు పెడుతున్న చూస్తూ వారికి మద్దతు ఇస్తున్న మంత్రి సీతక్క తన వైఖరి ఏంటో తెలపాలన్నారు మంత్రి సీతక్క రాష్ట్రానికి మంత్రినా? లేక ఆదివాసీల మంత్రి నా? గౌరవప్రదమైన పదవి లో ఉండి ఒకే కులంలో ఉన్న గిరిజనుల మధ్య గొడవలను రెచ్చగొడతారా అని ప్రశ్నించారు. ఇందిరా గాంధీ ప్రధాన మంత్రి గా ఉండి లంబాడీల ప్రత్యేక వేష భాషను చూసి 33 మంది ఎంపీ లతో కూడిన కమిషన్ ఏర్పాటు చేస్తే ఆ కమిషన్ 22 సార్లు సమావేశమై లంబాడీల ను సుగాలిలను గొండ్ లను కోయలను ఎస్ టి జాబితాలో చేర్చాలని నివేదిక ఇస్తే రాష్ట్రపతి ఆమోద ముద్ర తో చట్టబద్ధంగా చేర్చారు. కానీ ఈనాడు అదే కాంగ్రెస్ పార్టీ నాయకులు కొందరు వారి రాజకీయ ఉనికి ని కాపాడుకోవడం కోసం కుల రాజకీయ లు చేస్తున్నారు దీనిపై అన్ని రాజకీయ పార్టీ లు వారి వారి స్పష్టత ఇవ్వకపోతే రాబోయే రోజుల్లో లంబాడీల తిరుగుబాటు తప్పదని జర్పుల బాలాజీ నాయక్ హెచ్చరించారు.

70 నియోజకవర్గంలల్లో గెలుపు ఓటములను శాశించగల సత్తా లంబాడీలకు ఉందని గుర్తుచేసుకోవాలన్నారు

కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, అదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాబురావు ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగించాలని సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయడం ఇది రాజ్యాంగ ఉల్లంఘనేనని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు . తెగల మధ్య వైరుధ్యంపై కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు తమ పార్టీ, ప్రభుత్వాల వైఖరి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రాంతంలో ఆనాడు నిజాం సర్కార్ పాలనలో నలిగిపోయిన లంబాడీలు గిరిజన జాబితాలో చేర్చాలని, 20 సంవత్సరాల పాటు సుదీర్ఘ పోరాటంతో పాటు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు.

ఆనాడు రాజ్యాంగబద్ధంగా 1976లో పార్లమెంట్ ఆమోదంతో రాష్ట్రపతి గెజిట్తో గిరిజన తెగలో లంబాడీలు, బంజారాలు, సుగాలీలు గిరిజనులుగా గుర్తించారని ఆయన గుర్తు చేశారు. రాజ్యాంగబద్ధంగా గుర్తించబడ్డ లంబాడీలను కావాలని, కొన్ని రాజకీయ పార్టీలు కొన్ని శక్తులు తెగల మధ్య వైరుధ్యం సృష్టించి రాజకీయాల లబ్ది పొందాలని, అనేక సంవత్సరాలు నుండి కుట్రలు కొనసాగిస్తున్నారు. రాష్ట్రంలోని అధికార పార్టీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ, లంబాడీలను తొలగించాలని పిటిషన్ వేయటం సరైన పద్ధతి కాదని, ఇప్పటికైనా వారు వేసిన పిటిషన్ వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం గిరిజన వ్యతిరేక చర్యలకు పాల్పడుతూ ఏజెన్సీ హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ సంస్థలకు ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో అవకాశం కల్పిస్తుందని అన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు, గిరిజనులకు అనేక హామీలు ఇచ్చిందని వాటిని అమలు చేయకుండా నేడు ఇలాంటి ప్రయత్నాలు చేసి, తెగల మధ్య వైరుధ్యం కల్పించి కాలయాపన చేయాలని ఏమైనా కుట్ర చేస్తుందా అనే అనుమానం కలిగించే విధంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గిరిజన తెగల ముందు ఉన్న కర్తవ్యం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగాన్ని రక్షించుకోవడం, ఉన్న హక్కులను ఐక్యంగా కాపాడుకోవడం కోసం ముందుకు సాగాలని, గిరిజన తండాలు, గుడాలల్లో నిరుద్యోగ సమస్య, పోడు భూముల సమస్య, ఐటీడీఏ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన గిరిజన సబ్ ప్లాన్ నిధులు సాధించడం కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అన్ని తెగలు సమన్వయంతో వ్యవహరించాలని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోరారు

# పల్లె రహదారుల అభివృద్ధిలో కొత్తగూడెం నియోజకవర్గం ఆదర్శం.

- రూ .16.05కోట్లు మంజూరు తో గ్రామీణ రహదారుల కు మహర్దశ.
- 5.90కిలోమీటర్ల మేర రహదారులు, ఐదు హై లెవల్ వంతెనల నిర్మాణం చేపడుతున్నాం.
- త్వరితగతిన నిర్మాణాలను పూర్తిచేసి గ్రామాలకు రవాణా సౌకర్యం మీరుతుపరుస్తాం.
- విలేకర్ల సమావేశంలో కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు కూనంనేని.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),సెప్టెంబర్ 06,కొత్తగూడెం : పల్లె రహదారులను అభివృద్ధి చేయడంలో, ప్రజలకు కనీస మౌలిక వసతుల కల్పనలో కొత్తగూడెం నియోజకవర్గం ఆదర్శమని, వివిధ పథకాలలో మంజూరైన నిధులతో ఇప్పటికే గ్రామీణ అనుసంధాన రోడ్లు, ప్రధాన రహదారులు పూర్తిచేశామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. జర్నలిస్టు డే సందర్భంగా శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో కేక్ కట్ చేసిన అనంతరం, పాత్రికేయులను శాలువాలతో సన్మానించారు. అనంతరం జరిగిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ గ్రామీణ రహదారులు, పట్టణ అంతర్గత రహదారులు, వంతెనల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖా ద్వారా నియోజకవర్గంలో ఐదు హైలెవల్ వంతెనలు, 5.90కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణానికి పరిపాలనా అనుమతులు లభించాయని, ఇందుకోసం రూ.16.05కోట్ల నిధులు మంజూరయ్యాని తెలిపారు. ఈ నిధులతో లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని పెద్దతండా-మాన్యతండా మధ్య రూ.1.80కోట్ల వైతం హైలెవల్ వంతెన, హేమచంద్రాపురం-అనిశెట్టిపల్లి వరకు రెండు కిలోమీటర్ల మేర బిటి రోడ్డు, హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం, చుంచుపల్లి-చిట్టిరామవరం వరకు 2.70 కిలో మీటర్ల మేర బిటి రోడ్డు, హైలెవల్ వంతెన, పాతకొత్తగూడెం బైపాస్-పెనుబల్లి మధ్య హైలెవల్ వంతెన, సుజాతనగర్ మండల పరిధిలోని సీతంపేట-అంజనాపురం వరకు 1.20బిటి రోడ్డు, హైలెవల్ వంతెన వంతెన నిర్మాణం చేపడతామని, త్వరలో పనులు ప్రారంభించి ప్రజలకు అందుబాటు లోకి తెస్తామని తెలిపారు. విలేకర్ల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, జిల్లా సమితి సభ్యులు వంగ వెంకట్, జి వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేయాలి.

- వృత్తి నైపుణ్యాన్ని పెంచుకుంటేనే పాత్రికేయ రంగం లో గుర్తింపు.
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని.
- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఘనంగా జర్నలిస్టు డే వేడుక.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 06,

కొత్తగూడెం : జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి వారదులుగా పనిచేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. జర్నలిస్టు డేని పురస్కరించుకుని శనివారం క్యాంపు కార్యాలయం లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా కేక్ కట్ చేసిన ఆయన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషాతో కలిసి పలువురు జర్నలిస్టులకు పాలువాలు కప్పి సత్కరించారు. అనంతరం కూనంనేని మాట్లాడుతూ జర్నలిస్టు వృత్తి ఎంతో విలువలతో కూడినదని, సమసమాజ స్థాపన కోసం జర్నలిస్టులు అనునిత్యం కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పరిపాలనలో లోటుపాట్లు జరిగినప్పుడు, అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడినప్పుడు, దోపిడీ పెరిగిపోయినప్పుడు జర్నలిస్టులు వాటిపై అక్షర యుద్ధం చేయాలని, వ్యవస్థను, వ్యక్తులను గాడిలో పెట్టేందుకు కృషి చేయాలన్నారు. మారుతున్న కాలనుగునంగా జర్నలిస్టు వృత్తిలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయని, వృత్తి నియమాలను పాటిస్తూ విషయ పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు పెంచుకుంటూ నైపుణ్యతను ప్రదర్శించాలన్నారు. కొత్తగూడెం నియోజకవర్గాభివృద్ధికి ప్రభుత్వాన్ని ఒప్పించి పెద్ద ఎత్తున నిధులు తెస్తున్నామని, వివిధ అభివృద్ధి పథకాలు కొనసాగుతున్నాయని అన్నారు. మరింత అభివృద్ధి చేసుకునేందుకు ప్రతీ అంశంపై దృష్టి సారించామని, నియోజకవర్గాభివృద్ధికి జర్నలిస్టుల సూచనలు, సలహాలు కూడా అందించాలన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక నిధిని ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఇప్పటికే



ప్రభుత్వ పెద్దలతో చెప్పామని, అనునిత్యం పని ఒత్తిడితో ఉండే జర్నలిస్టులు ఆరోగ్యాల పట్ల, కుటుంబాల పట్ల శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఎంతో కాలంగా విలేకరులు ఎదురుచూస్తున్న ఇళ్ల స్థలాల సమస్య పరిష్కరించేందుకు కృషి మొదలు పెట్టామని, దీనిపై ఇప్పటికే కలెక్టర్ తో పలు దఫాలుగా చర్చించామని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరలో కార్యరూపం దాల్చేందుకు ప్రయత్నింస్తామని చెప్పారు. అర్హులైన ప్రతీ ఒక్క జర్నలిస్టుకు ఇంటి జాగా వచ్చేందుకు తన వంతు ప్రయత్నం తప్పకుండా ఉంటుందని, దీనిలో ఎలాంటి సందేహాలకు తావులేదన్నారు. నాగాచారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విలేకరులు మోటమర్రి రామకృష్ణ, జనుమాల రమేష్, పండా సత్యానంద్, కాగితపు వెంకటేశ్వరరావు, దాసరి వెంకటేశ్వరావు, కల్లోజి శ్రీనివాస్, లక్ష్మణ్ రావు, శశి, గోవింద్, సతీష్, నరసింహారావు, రాజేష్, ఈశ్వర్, నవీన్ కుమార్ అనుపమ తదితరులు పాల్గొన్నారు.

## అరూరు గ్రామంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు విరాళం అందజేత.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 6. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని ఆరూరు గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు ఐదు వేల రూపాయలు మరియు హనుమాన్ యూత్ అసోసియేషన్ సభ్యులకు 5000 రూపాయలు మొత్తం కలిపి పది వేల రూపాయలు శ్రీ తుమ్మల నరసయ్య సేవాసమితి అధ్యక్షులు, యాదవ సంఘం అధ్యక్షులు, మత్స్యగిరి గుట్ట మాజీ డైరెక్టర్ కసిర బోయిన లింగయ్య యాదవ్ అందజేసినారు,ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానం చేసినారు. ఈ కార్యక్రమంలో గ్రామం యువకులు పెద్దలు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## గంగమ్మ ఒడిలో కి గణపయ్యలు విఘ్నేశ్వరుడికి వీడ్కోలు..



సి.కే న్యూస్ .చింతకాని ప్రతినిధి. జీ పిచ్చయ్య:చింతకాని మండలం జగన్నాధపురం గ్రామంలో వరసిద్ధి వినాయక నవరాత్రుల పాటు విశేష పూజలందుకొని.. గంగమ్మ ఒడి లోకి చేరుతున్న గణపయ్యకు గ్రామ ప్రజలు కమిటీ సభ్యులు దప్పు చూపులతో కేరింతల తో ఘనంగా వీడ్కోలు పలుకుతూ... వినాయక నిమజ్జన శోభాయాత్రలను సంతోషాల మధ్య ప్రశాంతంగా జరుపుకుంటూ గంగమ్మ ఒడికి గణపయ్యను పంపడం జరుగుతుంది..

గణపతి బప్పా మోరియా జై బోలో గణేష్ మహారాజ్ కి జై జై జై జై

ఈ కార్యక్రమానికి చింతకాని మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు బందెల నాగార్జున.గణేష్ యూత్ పాల్గొనడం జరిగినది..

## వెలుగుమట్ల పార్కులో విరబూసిన స్నేహబంధం



సి కె న్యూస్ ప్రతినిధి ఖమ్మం: ఏడేళ్ల ఎడబాటు%ొ% కానీ హృదయాల్లో మాత్రం నిన్నటి తరగతి గదుల జ్ఞాపకాలే! కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)లో చదివిన స్నేహితులు ఒకరినొకరు మరచిపోలేకపోయారు. ఇంకా జీవితంలో పూర్తిగా స్థిరపడకపోయినా, కొందరు చదువులు కొనసాగిస్తూనే ఉన్నా, మరికొందరు కొత్త ఉద్యోగాల్లో తలమునకలవుతున్నా%ొ% "మన కేజీబీవీ రోజులు మళ్లీ గుర్తు చేసుకుందాం" అన్న ఆలోచనే వారిని మళ్లీ ఒకే వేదికపైకి తీసుకొచ్చింది.

వాట్సాప్ నుంచి వెలుగుమట్ల వరకూ...

కొన్ని చిన్ని చిన్ని సందేశాలు%ొ% ఫోన్‌లో పలకరింపులు%ొ% ఓ వాట్సాప్ గ్రూప్. అదే వారందరినీ ఒకే తీగలా మళ్లీ కట్టిపడేసింది. ఆ పిలుపుతో శనివారం వెలుగుమట్ల పార్కులో కలుసుకున్న కేజీబీవీ విద్యార్థినులు మళ్లీ చిన్నారుల్లా గడిపారు. జ్ఞాపకాలలో మునిగి పంచుకున్న చిన్న చిన్న సంఘటనలు, ఆటపాటలు, ఒకరిపై ఒకరు వేసుకున్న సరదా జోకులతో అందరి కళ్లల్లోనూ ఆనందం వెల్లివిరిసింది.

గురువులకు కృతజ్ఞత

తమ జీవితానికి మార్గదర్శకులైన గురువులను కలిసి సత్కరించడం ఆ స్నేహభావ సమ్మేళనానికి మరింత ప్రత్యేకతను తెచ్చింది. శాలువాలు కప్పి "మా ఎదుగుదల వెనుక మీ ఆశీస్సులే ప్రధాన కారణం. మీ ఋణం ఎప్పటికీ తీర్చలేం" అంటూ కృతజ్ఞతాభావాన్ని వ్యక్తం చేశారు. గురువుల ఆశీస్సులు ఎల్లవేళలా తమతో ఉండాలని కోరుకున్నారు.

అరుదైన కలయిక...

సాధారణంగా స్నేహితుల కలయికలు చాలా కాలం తరువాతే జరుగుతుంటాయి. కానీ జీవిత ప్రయాణం మొదలైన ఏడేళ్లకే తిరిగి కలుసుకోవడం, బాల్య జ్ఞాపకాలను పంచుకోవడం, గురువులకు కృతజ్ఞత తెలపడం ఖమ్మం కేజీబీవీ విద్యార్థినుల ఈ కలయిక నిజంగా ఒక అరుదైన, హృదయాన్ని తాకే ఘటనగా నిలిచింది.

# కమ్యూనిస్టు ఉద్యమానికి చిగుర్లు

- పెట్టుబడిదారి సమాజానికి చివరిరోజులు
- మోడీ అంతటి వ్యతిరేకే ఎర్రజెండాకు దండాలు
- ప్రపంచ ఆధిపత్యాన్ని కోల్పోతున్న అమెరికా
- ఆదర్శ కమ్యూనిస్టు నర్రా రమేశ్‌కు నివాళులు
- సంతాప సభలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని



సి కె న్యూస్ ప్రతినిధి: ప్రపంచంలోనే కమ్యూనిస్టు ఉద్యమం, సిద్ధాంతాల బలం బలహీనపడిన పరిస్థితుల్లో ఉద్యమాన్ని అంటిపెట్టుకోవటం అనేది గొప్ప కమ్యూనిస్టు లక్షణం...అటువంటి లక్షణమున్న నాయకుడు నర్రా రమేశ్ అని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. పెట్టుబడిదారి సమాజానికి చివరి ఆశలు కొన్ని ఉన్నాయని తెలిపారు. మళ్లీ కమ్యూనిస్టు ఉద్యమం చిగురించే రోజుల్లో రమేశ్ చనిపోవటం దురదృష్టకరమన్నారు. అనారోగ్యంతో ఖమ్మంలోని ఓ ఆస్పత్రిలో చికిత్సపొందుతూ శనివారం తెల్లవారుజామున మృతి చెందిన మాజీ కౌన్సిలర్, పార్టీ జిల్లా నాయకులు నర్రా రమేశ్ (58) సంతాప సభ పార్టీ జిల్లా కార్యాయలంలో జరిగింది. రమేశ్ భౌతికకాయంపై ఎర్రజెండా కప్పి నివాళులు అర్పించిన అనంతరం సీపీఐ(ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సంతాప సభలో తమ్మినేని మాట్లాడారు. కమ్యూనిస్టు, సోషలిస్టు వ్యతిరేకి, మతోన్మాది, అమెరికాకు వంగి వంగి దండం పెట్టిన ప్రధాని మోడీ ఇప్పుడు చైనా వెళ్లి ఎర్రజెండాకు నమస్కరించే పరిస్థితులు వచ్చాయన్నారు. మనమంతా కలిసి అమెరికాను ఎదుర్కోవాలని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా ప్రధాని పుతిన్‌తో కలిసి ఫ్రంట్ ఏర్పాటుకు సిద్ధపడటమే కమ్యూనిస్టు ఉద్యమానికి మంచిరోజులు వచ్చాయనేందుకు నిదర్శనమన్నారు. జాతీయోద్యమం గురించి రమేష్ గొప్పగా పాఠం చెప్పేవాడని, జాతీయోద్యమం అంటే సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటమని వివరించాడని గుర్తు చేశారు. బ్రిటీష్ సామ్రాజ్యవాదులు దేశాన్ని దోపిడీ చేస్తుంటే 200 ఏళ్ల పాటు భారతీయులు పోరాడారని, ఆ పోరాటాన్ని తన గొంతుతో శ్రావ్యంగా వినిపించేవాడు రమేశన్నారు. అమెరికన్ సామ్రాజ్యవాదం బలహీనపడి, ప్రపంచ ఆధిపత్యాన్ని కోల్పోయే స్థితి వచ్చిందన్నారు. ఇదీ కమ్యూనిస్టులు చెప్పేమాట కాదు...ప్రపంచ పెట్టుబడిదారులు కూడా అంగీకరిస్తున్న విషయమన్నారు. రమేశ్ ఆశయాన్ని ముందుకు తీసుకెళ్లటమే మనందరి ముందున్న కర్తవ్యమని తెలిపారు. రమేశ్‌కు పార్టీ కేంద్ర, రాష్ట్ర కమిటీల తరఫున హృదయపూర్వక నివాళు లర్పించారు.

నర్రా రమేశ్‌లో గొప్ప కమ్యూనిస్టు లక్షణాలు

నర్రా రమేశ్ మరణం చాలా బాధాకరమన్నాని, అతని శక్తిసామర్థ్యాలు ప్రత్యేకమైనవని తమ్మినేని తెలిపారు. మాట్లాడటం, ప్రజల్లోకెళ్లటం...సిద్ధాంతాన్ని అర్థం చేసుకోవటం, ప్రజల పట్ల అంకితభావంతో పనిచేయటం, స్నేహబంధాలు ఏర్పరుచుకోవటం రమేశ్‌కున్న గొప్ప లక్షణాలన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే రమేశ్‌కున్న సామర్థ్యాలను బట్టి చూస్తే జిల్లా నాయకుల్లో ఏ ఒక్కరికన్నా తక్కువ కాదన్నారు. నిర్మాణ సామర్థ్యం, దక్షత, సైద్ధాంతిక స్పష్టత ఉన్న కామ్రేడన్నారు. ఆస్థాయి ఆలోచనలు కలిగిన వారు కూడా కుటుంబం, ఆర్థిక పరిస్థితులు, ఇతర కష్టాలు, ఆరోగ్య పరిస్థితుల వల్లనో పరిమితులు పెట్టుకుంటారు. కానీ ఇవేవీ కారణాలు కాకుండానే రమేష్ తనకు తానే పరిమితి విధించుకున్నారని, ఆ సామర్థ్యాలను పార్టీకి వినియోగించకుండా దూరమయ్యారన్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకుల్లో ముఖ్యమైన రెండు లక్షణాలను గమనిస్తున్నామని, కొద్దిమంది పార్టీ సిద్ధాంతాన్ని, ఆశయాన్ని అర్థం చేసుకొని నమ్మి, తుదికంటా పార్టీకి కట్టుబడి పనిచేస్తారని, సిద్ధాంతం పట్ల విశ్వాసం కలిగి ఉంటారన్నారు. కానీ వారిలో ఎక్కువమందికి ప్రజలతో సన్నిహిత సంబంధాలు ఉండటం కష్టమనీ, అదీ వాళ్లలోపమని కాదు, వాళ్లు పెరిగిన తీరు, ప్రజలతో కలిసిపోయే టాలెంట్, ప్రజల నాడిని అర్థం చేసుకొనే స్వభావంలో పరిమితులు ఉండొచ్చున్నారు. పార్టీ సిద్ధాంతాన్ని, మార్క్సిజాన్ని అర్థం చేసుకోవటం వేరు...దానికి అతీతంగా ఇవ్వాళ ఉన్న సమాజం అవసరాలను అర్థం చేసుకొని ప్రజలతో కలిసిపోవటం వేరన్నారు. ఇవి రెండూ మిక్స్‌కానప్పుడు ప్రజానాయకులు కాలేరని, పార్టీ నాయకులు మాత్రమే కాగలుగుతారన్నారు. ప్రజల్లో రాణింపు తెచ్చుకోవటంలో వీరిలో పరిమితులు ఉంటాయన్నారు. రెండో రకం చాలా పాపులర్‌గా ఉంటారు...ప్రజలను సూదంటిరాయిలా ఆకర్షిస్తారు...కానీ సిద్ధాంతాలు శూన్యంగా ఉంటాయన్నారు. ఇలాంటి వాళ్లు చాలా స్పీడ్‌గా పెరుగుతారు...కానీ ఎన్నాళ్లు ఉంటారో...ఎప్పుడు బయటకు పోతారో తెలియదన్నారు. ఆ రకమైన అనుభావాలు కూడా చాలా ఉన్నాయని, ఇవి రెండు లక్షణాలు కూడా ఒకే మనిషిలో ఉండటమనేది చాలా అరుదన్నారు. ఈ రెండు లక్షణాలు ఉన్న ఆదర్శకమ్యూనిస్టు కామ్రేడ్ నర్రా రమేశ్ అని వివరించారు. వ్యక్తిత్వ విషయాల్లో ఒకటి, అర లోపాలు చూపి దానిని బట్టి అంచనా వేయటమనేది కరెక్ట్ కాదన్నారు. మనిషి జీవితంలో అనేక కోణాలు ఉంటాయని, కానీ ప్రజలకు సంబంధించి ఏ ఆశయం కోసమైతే అంకితమయ్యామో దానిని పాటించటం..ముందుకు తీసుకుపోవటంలో రమేశ్ నిర్వహించిన ప్రాత అనేకముందన్నారు. 58 ఏళ్ల వయసులో సుమారు 40–45 ఏళ్లపాటు అదే ఆశయానికి కట్టుబడి ఉండటం, వేరే స్వార్థం లేకుండా ఉండటం...అనారోగ్యంలోనూ పార్టీ గురించి ఆలోచించటం నర్రా రమేశ్‌లో ఉన్న ఉత్తమ కమ్యూనిస్టు లక్షణమని తెలిపారు. కుటుంబం ఇబ్బందులపాల్కెనా పార్టీ ఇబ్బందుల పాలుకాకూడదు అనే ఆలోచన చేసిన వారే గొప్ప కమ్యూనిస్టన్నారు. దురదృష్టవశాత్తు ఆయన శక్తిసామర్థ్యాలను పూర్తిగా వినియోగించే ఆలోచన తను చేయలేకపోయాడన్నారు. ఆయన ఆలోచనను తీర్చిదిద్ది, లోపాలను అధిగమించే విషయంలో మేము కూడా సరైన కృషి చేయలేదేమో..! అనిపిస్తోందని తమ్మినేని ఆవేదన చెందారు. రమేశ్ నుంచి పట్టుదలను అంకితభావాన్ని మనం నేర్చుకోవాల్సి ఉందన్నారు. కష్టసమయంలో కూడా కమ్యూనిస్టు ఉద్యమాన్ని అంటిపెట్టుకోవటం అనేది సాధారణ విషయం కాదన్నారు. విద్యార్థి, యువజన ఉద్యమంలో నర్రా రమేశ్ కీలకంగా వ్యవహరించారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ తెలిపారు. పార్టీ అవసరాలు ఎక్కడున్నాయంటే అక్కడికెళ్లి పనిచేశాడని గుర్తు చేశారు. చిన్న వయస్సులోనే వామపక్ష భావాల వైపు వచ్చిన నర్రా రమేశ్ ఖమ్మం నగర ఉద్యమంలో కీలకంగా వ్యవహరించారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. పేదల ఇండ్ల స్థలాలు, మంచినీటి సమస్యపై కౌన్సిలర్‌గా గళమెత్తారన్నారు.

ర్యాలీగా నర్రా రమేశ్ అంతిమయాత్ర

నర్రా రమేశ్ అంతిమయాత్ర నగరంలో ర్యాలీగా సాగింది. సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయం నుంచి భౌతికకాయాన్ని ప్రదర్శనగా బురహాన్‌పురంలోని ఆయన స్వగృహానికి తీసుకెళ్లారు. అక్కడి నుంచి ప్రకాశ్‌నగర్‌లోని వైకుంఠ ధామం వరకు యాత్ర సాగింది. అక్కడ రమేశ్ అంత్యక్రియలు నిర్వహించారు. నర్రా రమేశ్‌కు భార్య నాగలక్ష్మి, కుమార్తె లోహిత, కుమారుడు లిఖిత్ ఉన్నారు. ఆయన సతీమణి నాగలక్ష్మి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేస్తున్నారు. ఈ సంతాప సభలో ఈ సంతాపసభలో కార్పొరేటర్లు యర్రా గోపీ, యల్లంపల్లి వెంకట్రావ్, బి.వెంకట్‌కుమార్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, ఏజె రమేశ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, పి.రాజారావు, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు, మాచర్ల భారతి, బుగ్గవీటి సరళ, సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, బొంతు రాంబాబు, మాదినేని రమేశ్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, పార్టీ సీనియర్ నాయకులు పి. సోమయ్య, ఎం.సుబ్బారావు, దేవేంద్ర, పొన్నం వెంకటేశ్వరరావు, సీపీఐ జిల్లా నాయకులు శింగు నర్సింహారావు, ప్రముఖ రచయిత మువ్వా శ్రీనివాసరావు, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా నాయకులు సీవై పుల్లయ్య, అశోక్, డాక్టర్ చీకటి భారవి తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం వద్ద గోదావరి నదిలో గణేష్ నిమజ్జనోత్సవానికి పకడ్బందీ చర్యలు

**గోదావరి నది కరకట్ట వద్ద గణేష్ నిమజ్జోత్సవం జరిగే ప్రదేశాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.**



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 06,

గణేశ్ నవరాత్రులు ముగించుకొని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భద్రాచలం వద్ద గోదావరి నదికి నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలియజేసారు. శనివారం నిమజ్జనం జరిగే ప్రదేశాలను జిల్లా ఎస్పీ సందర్శించారు.అక్కడ ఉన్న అధికారులకు పలు సూచనలు చేశారు.నిమజ్జన సమయంలో ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు వారి సూచనలను పాటించాలని విజ్ఞప్తి చేశారు.పోలీసు వారి యొక్క సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల లో సీసీ కెమెరాల పర్యవేక్షణలో గణేష్ నిమజ్జన ఊరేగింపు కార్యక్రమాలు మరియు నిమజ్జన కార్యక్రమాలను పూర్తి చేయనున్నామని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా ఊరేగింపు సమయంలో డీజేలు,బాణాసంచా కాల్చడం వంటివి నిషేధమని సూచించారు.ముఖ్యంగా ఉత్సవ కమిటీ సభ్యులు బాధ్యతగా నియమ నిబంధనలను పాటిస్తూ పోలీసు వారి సూచనలను పాటించాలని కోరారు. చట్టానికి విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భక్తి శ్రద్ధలతో నవరాత్రులను ముగించుకొని ఆఖరున జరిగే నిమజ్జన కార్యక్రమాన్ని మత సామరస్యంతో, శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి కూడా ఎక్కువ మొత్తంలో భద్రాచలానికి నిమజ్జనానికి వస్తున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా రద్దీగా ఉండే ప్రదేశాలలో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టడమైనదని తెలియజేసారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన నాగపూర్ గ్రామ బీఆర్ఎస్ నాయకులు....



పెబ్బేరు సెప్టెంబర్06 (సి కే న్యూస్)ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ చేస్తున్న పనులకు సంక్షేమ పథకాలకు ఆకర్షించి రేవల్లి మండలం నాగపూర్ గ్రామానికి చెందిన 15 మంది బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు,ఉమ్మడి గోపాల్ పేట్ మండల ఇంచార్జీ సత్యశీలారెడ్డి ఆధ్వర్యంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి ఎమ్మెల్యే మేఘారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో దుర్భర పరిస్థితులు ఎదుర్కొన్నామని నేడు ఇందిరమ్మ రాజ్యంలో అందరితో కలసి పనిచేయాలని ఇష్టంతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు వారు పేర్కొన్నారు.కార్యక్రమంలో గ్రామ నాయకులు వేణు,చెన్నకేశవులు,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

# సమాజ సేవలో జర్నలిస్టుల పాత్ర అమోఘం.

**బి సి ఎం ప్రెస్ క్లబ్ అండ్ మీడియా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా జర్నలిస్ట్ డే వేడుకలు.**

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 06, భద్రాచలం: ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిస్టులు నాలుగో స్తంభంగా నిలుస్తూ సమాజానికి అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని పలువురు వక్తలు కొనియాడారు. శనివారం, బీసీఎం ప్రెస్ క్లబ్ మీడియా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక కొత్త మార్కెట్ ప్రెస్ క్లబ్ ఆఫీసులో 'జర్నలిస్ట్ వేడుకలు' అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి పలువురు సీనియర్ జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులు హాజరై ఒకరినొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు ..ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు డి రవి కుమార్, బి సాయి కౌశిక్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ, ప్రజల గొంతుకగా నిలుస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి తమ సొసైటీ కట్టుబడి ఉందని తెలిపారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు, వారి కుటుంబాలకు అండగా నిలవడంతో పాటు నేటి ఆధునిక కాలంలో వార్తా సేకరణలో ఎదురవుతున్న సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని, వాస్తవాలను ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత ప్రతీ జర్నలిస్టుపై ఉందని గుర్తు చేశారు. నిష్పక్షపాతంగా, నిర్భయంగా పనిచేసే జర్నలిస్టుల వల్లే సమాజంలో జవాబుదారీతనం పెరుగుతుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న క్లబ్ కోశాధికారి జీవన్ శివకుమార్ సహాయ



కార్యదర్శి సందీప్ రాము నవీన్ మరియు క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొనారు.

# నెవ్వర్ బిఫోర్ పాత్రలో ప్రభాస్.. డార్లింగ్ కోసం సందీప్ బిగ్ ప్లాన్



రెబల్ స్టార్ ప్రభాస్– సందీప్ రెడ్డి వంగా మోస్ట్ అవెయిటెడ్ సినిమా స్పిరిట్ త్వరలోనే సెట్స్ పైకి వెళ్లనుంది. ఈ కాంబినేషన్ ప్రకటించిన రోజు నుండి ప్రేక్షకులలో అంచనాలను పెంచుతోంది. ఇందులో ప్రభాస్ ఎన్నడూ లేని విధంగా పోలీసు పాత్రలో నటించనున్నారు. దీంతో అంచనలు కూడా ఆ రేంజ్ లో పెరిగిపోతున్నాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించి మరో ఆసక్తికరమైన వార్త చక్కర్లు కొడుతుంది. ఈ పోలీసు యాక్షన్ థ్రిల్లర్‌లో ప్రభాస్ ఇంతకు ముందెన్నడూ చూడని లుక్ లో కనిపిస్తాడని సినీ వర్గాల్లో వినిపిస్తున్న మాట.

ఈ పాత్ర కోసం ప్రభాస్ ప్రత్యేక లుక్ రెడీ చేసుకుంటున్నారని తెలిసింది. అలాదే దీని కోసం ఫిజికల్ గా కూడా బాగా బరువు తగ్గాడట. అలాగే తన హెయిర్ స్టైల్ కూడా మారినట్లు రీసెంట్ గా ఇంటర్నెట్ లో సర్క్యులేట్ అవుతున్న ఫొటోల్లో కనిపిస్తుంది. అలాగే సాధారణంగా కాకుండా ప్రభాస్ ఈ సినిమాలో కొత్త హెయిర్ స్టైల్, ట్రెండీ ఔట్ ఫిట్ లో కనిపించనున్నారని టాక్. ఈ సినిమాతో సందీప్.. ప్రభాస్ ను తన కంఫర్ట్ జోన్ లో నుంచి బయటకు తీసుకురానున్నట్లు తెలుస్తోంది.అయితే ప్రభాస్ సాధారణంగా ఇంట్రోవర్ట్ అని అందరికీ తెలుసు. అతడు బయట ఆడియో ఫంక్షన్లలో, ఇంటర్వ్యూల్లో కూడా పెద్దగా మాట్లాడడు. షూటింగ్ లోనూ కంఫర్ట్ జోన్ లోనే ఉంటాడని టాక్ ఉంది. కానీ, ఈ సినిమా కోసం సందీప్.. ప్రభాస్ ను పూర్తిగా మార్చేయనున్నారని తెలుస్తోంది. ఆయనను పూర్తిగా తన కంఫర్ట్ జోన్ నుంచి బయటకు తీసుకొచ్చి షూటింగ్ జరపనున్నట్లు సమాచారం. ఈ వార్తతో అభిమానులు చాలా ఉత్సాహంగా ఉన్నారు.

అంతేకాకుండా సందీప్ వంగా తన హీరోల నుండి ఉత్తమ నటనను తీసుకువస్తాడు. గతంలో ఆయన తెరకెక్కించిన విజయ్ దేవరకొండ, షాహిద్ కపూర్, రణ్ బీర్ ల విషయంలో ఇదే జరిగింది. ఆయా హీరోల ఫుల్ యాక్షన్ మోడ్ ను ప్రేక్షకులకు పరిచయం చేశారు. ఇక స్పిరిట్ లోనూ ప్రభాస్ కోసం ఇలాంటి పాత్రనే రెడీ చేశారని సమాచారం. ఇది ఫ్యాన్స్ కు ఫుల్ కిక్ ఇస్తుందని.. చూడడానికి రెండు కళ్లు సరిపోవని అంత గ్రాండ్ గా ప్రభాస్ పాత్రను డిజైన్ చేస్తున్నారని అంటున్నారు.

ఇక ఇదే నెలలో స్పిరిట్ పట్టాలెక్కే ఛాన్స్ ఉంది. ఈ సినిమా ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటుంది. అటు సందీప్ లొకేషన్ల వేటలో ఉన్నారు. అయితే సినిమా ఈ నెలలోనే ప్రారంభమైనా.. ప్రభాస్ మాత్రం నవంబర్ లో సెట్స్ లో అడుగుపెట్టే ఛాన్స్ ఉంది. ఈ సినిమాలో త్రిప్తి దిమ్రి హీరోయిన్ గా నటిస్తోంది. ఇంకా నటీనటులకు సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది.



చిక్ క్యాజువల్ గ్లామ్‌లో నటాషా సింగ్ స్టన్స్



వైబ్రెంట్ ఆరెంజ్ డ్రెస్‌లో కంగనా శర్మ స్టన్స్

# నేను ఫోటోలు తీసేవాళ్లను నమ్మను.. నటి ఫికర్!

నేను ఫోటోలు తీసేవాళ్లను నమ్మను.. కొన్ని ఫోటోలను తీసి ఉద్ధేశపూర్వకంగా వాటిని జూమ్ చేయడం ద్వారా సంచలనాలను సృష్టించాలని అనుకుంటారు%--% అని అన్నారు కృతి సనోన్. తాను పొట్టి దుస్తుల్లో ఉన్నప్పుడు ఫోటోగ్రాపర్లు తనను రకరకాల కోణాల్లో ఫోటోలు తీసేందుకు ఆరాటపడతారని, కానీ తాను వేదికలపైకి వెళ్లినప్పుడు తన సహచరులను తనకు ముందుగా నిలబడాలని రెక్వెస్ట్ చేస్తానని కూడా కృతి చెప్పింది.వారు చూసే కోణం తప్పుడు కోణం.. ఉద్ధేశపూర్వకంగా అలాంటి ఫోటోలు తీస్తారు! అని కూడా కృతి అన్నారు. సినీరంగంలో ఎదగాలనుకున్న నటీమణులకు ఇలాంటి వ్యక్తుల వల్ల సమస్యలు తలెత్తుతాయని కూడా తెలిపారు. అయితే సెలబ్రిటీల గోప్యతను కాపాడే విషయంలో హాలీవుడ్ మీడియా పద్ధతిగా ఉంటుందని కూడా కృతి కితాబిచ్చింది. ఓసారి ప్రియాంక చోప్రా గౌన్ వేదికపైనే జారిపోతుండగా, ఆ సమయంలో తన గౌరవాన్ని కాపాడుతూ అంతర్జాతీయ మీడియా దానిని షూట్ చేయలేదని చెప్పింది. కానీ భారతీయ మీడియా అలా కాదు. శరీర అందాలను హైలైట్ చేయాలని తహతహలాడుతుంది. వీటిని మీడియాలు స్పెషల్ స్టోరీలుగా వేస్తారు. అయినా మీడియా, సెలబ్రిటీల మధ్య పరస్పర గౌరవం ఉండాలి! అని కృతి పేర్కొంది. అసలు మీడియాలు మహిళలను ఎలా చూస్తాయో చెప్పాలని కూడా కృతి ఈ సందర్భంగా కోరారు. ఇది త్రోబ్యాక్ వీడియో అయినా జోరుగా వైరల్ అవుతోంది.మహిళల రక్షణ, గోప్యత, గౌరవం గురించి కృతి మాట్లాడిన విషయాలు అందరికీ నచ్చాయి. కృతి సనోన్ తో పాటు ఇటీవలి కాలంలో పలువురు యువనటీమణులు ఇండస్ట్రీలో సమస్యలపై బహిరంగంగా చర్చిస్తూ చర్చల్లోకొస్తున్నారు. కాక్ టైల్ 2, తేరే ఇష్క్ మే అనే రెండు భారీ చిత్రాల్లో కృతి సనోన్ నటిస్తోంది.

